/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | గురువారం • 23-2-2023 • సంపుటి:7 • సంచిక:49 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, గురువారం, తిథి: చవితి, ఉ.3.24 నుంచి రేపు ఉ.1.33 వరకు, నక్షత్రం: రేవతి, ఉ.4.50 నుంచి రేపు ఉ.3.44 వరకు, వర్జ్యం: రా.11.29-1.04 వరకు, దుర్ముహూర్తం: మ.12.06-12.52 వరకు, రాహుకాలం: మ.1.56-3.23 వరకు

## భారత్‌లో ఐటీ సర్వే.. బీబీసీకి అండగా బ్రిటన్

2




## వికీపీడియా ఎఫెక్ట్

'అదానీ' మార్కెట్ క్యాప్‌లో రూ.51 వేల కోట్లు ఆవిరి

2



## దుర్మార్గుల పీడ నుంచి
# రాష్ట్రాన్ని కాపాడాలి

- ప్రజాస్వామ్యం, నియంతృత్వం మధ్య యుద్ధం జరుగుతోంది
- ప్రశ్నించే వారిపైనా ఎదురుదాడి చేస్తున్నారు
- పోలీసులతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు
- అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం
- ప్రతిపక్షాలను అణచివేతకు గురైతే నష్టపోయేది ప్రజలే
- అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందాం
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** ప్రజల తరపున గళం వినిపిస్తున్న బడుగు, బలహీన వర్గాలను అణచివేయాలనే కుట్రలో భాగంగానే అధికార పార్టీ నేతలు గన్నవరం హింసకు పాల్పడ్డారని టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రశ్నించే ప్రజలు, ప్రజా సంఘాలు, వారి పక్షాన పోరాడే ప్రతిపక్షాలు అణచివేతకు గురైతే అంతిమంగా నష్టపోయేది సామాన్య ప్రజానీకమే అని అన్నారు. గన్నవరం విధ్వంసంపై రాష్ట్ర ప్రజలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. ఈ పోరాటంలో అందరం కలిసి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

**పోలీసులతోనే తప్పుడు కేసులు పెట్టించి..**

సమష్టి తిరుగుబాటుతో ప్రభుత్వ ఉగ్రవాదాన్ని ఎదుర్కొందామని చంద్రబా బు అన్నారు. మన భవిష్యత్తు.. మన బిడ్డల భవిష్యత్తుని కాపాడుకుం దామని విజ్ఞప్తి చేశారు. జగన్ రాజకీయ కక్ష సాధింపునకు పోలీసులు పావు ల్లా మారుతున్నారని విమర్శించారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసు లతోనే తప్పుడు కేసులు పెట్టించి, తన వికృత రాజకీయానికి

..మిగతా 2లో

## పోలీస్ స్టేషన్లలో సీసీటీవీలు తప్పనిసరి

ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** పోలీసు స్టేషన్లు, దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను నెల రోజుల్లోగా పాటించాలని సూ చించింది. న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మార్చి 29 వరకు తమ సమ్మతి అఫిడవిట్లను దాఖలు చేయాలని ప్రభుత్వాలను కోరింది. అయితే పాటించని పక్షంలో సంబంధిత అధికారులపై అవసరమైన చర్యలు తీసు కోవాలని హెచ్చరించింది. ఆదే శాలు పాటించకపోతే కేంద్ర హోంశాఖ కార్య దర్శి, ముఖ్య కార్యదర్శులు, ఆయా రాష్ట్ర ప్రభు త్వాల హోం కార్యదర్శులపై

..మిగతా 2లో

## బీజేపీ గెలుపు కోసమే టీఎంసీ ప్రయత్నం

దీదీ పార్టీపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



**షిల్లాంగ్, ఫిబ్రవరి 22:** భారత్ జోడో యాత్ర ముగించిన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ.. దేశంలో వరుసగా జరగబోయే అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారించారు. తాజాగా ఈశాన్య రాష్ట్రం మేఘాలయాలో కాంగ్రెస్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో తృణమూల్ కాంగ్రెస్‌పైనా ఆయన సంచలన ఆరోపణలు చేశారు.షిల్లాంగ్‌లో ఇవాళ (బుధవారం) ప్రచార సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. బీజేపీతో పాటు తృణమూల్ కాంగ్రెస్‌పైనా సంచలన ఆరోపణలు చేశారు. టీఎంసీ చరిత్ర ఏంటో మీ అందరికీ తెలుసు. పశ్చిమ బెంగాల్లో హింస, కుంభకోణాలకు కారణమైంది. అలాగే వాళ్లు

..మిగతా 2లో

## కొత్త గవర్నర్‌కు స్వాగతం పలికిన సీఎం జగన్

**అమరావతి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** ఏపీ నూతన గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కేంద్రం నియమించిన సంగతి తెలిసిందే. కాగా, ఈ నెల 24వ తేదీన గవర్నర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు కొత్త గవర్నర్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. కాగా, అబ్దుల్ నజీర్ బుధవారం ఏపీకి చేరుకున్నారు. సతీసమేతంగా సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి గన్నవరం ఎయిర్ పోర్టుకి చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో కొత్త గవర్నర్‌కు స్వాగతం పలికారు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు జస్టిస్ అబ్దుల్ నజీర్.



## లా నేస్తం నిధుల విడుదల

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్న సీఎం

**అమరావతి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం 'వైఎస్సార్ లా నేస్తం' నిధులను విడుదల చేశారు. జూనియర్ లాయర్ల ఖాతాల్లోకి రూ.కోటి 55 వేలు జమ చేశారు. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 2,011 మంది జూనియర్ న్యాయవాదులకు లబ్ధి చేకూరుతుంది. మూడేళ్లకు రూ.5 వేల చొప్పున వారికి ఆర్థిక సాయం అందనుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. న్యాయవాదులుగా రిజిస్టర్ చేసుకున్న వారికి మొదటి మూడు సంవత్సరాలు చాలా ఇబ్బందులుంటాయని తనకు పాదయాత్రలో చెప్పారని గుర్తు చేసుకున్నారు. న్యా యవాదులకు అండగా ఉండేందుకే ఈ 'లా నేస్తం' పథకాన్ని తీసుకొచ్చామన్నారు. తమ కాళ్లమీద తాము నిలబడగలిగే వృత్తిలో న్యాయవాదులున్నారని.. ప్రభుత్వం తోడుగా నిలబడ్డం వల్ల డబ్బులేని పేదవాడికి సహాయం చేయగులుగుతారనే విశ్వాసం ఉంటుందని అన్నారు.ఈ మూడున్నరేళ్లలో దాదాపు 4,248 మంది లాయర్లను తాము ప్రతినెలా ఆదుకున్నామని జగన్ చెప్పారు. వాళ్ల స్థిరపడటానికి వారికి తోడ్పాటు అందించామని, రూ. 35.4 కోట్లు సహాయంగా ఇచ్చామని, దాదాపు కోటి రూపాయల పైన వారికి జమ చేస్తున్నామని అన్నారు. ఈ పథకంలో కొత్తగా కొన్ని మార్పులు తీసుకొచ్చామన్న ఆయన..




..మిగతా 2లో

## 2024లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

వంద మంది మోదీ, షాలు వచ్చినా ఆపలేరు

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** 2024 ఎన్నికల్లో బీజేపీని గద్దె దించుతామని, కాంగ్రెస్ ప్రతిపక్ష కూటమికి నేతృత్వం వహిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. భావసారూప్యం ఉన్న పార్టీలతో చర్చ జరుగుతోందని ఆయన వెల్లడించారు. ప్రధాని మోదీ అనేక సార్లు దేశాన్ని ఎదుర్కొనే ఏకైక వ్యక్తిని నేను, ఇతర వ్యక్తులు

..మిగతా 2లో

## ఉమ్మడి సర్వే పనులను త్వరగా పూర్తిచేయండి

పోలవరం ప్రాజెక్టుపై ఏపీ, తెలంగాణకు కేంద్రం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుపై కీలక ఆదేశాలు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు కేంద్ర జలశక్తి శాఖ లేఖ రాసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుపై జనవరి 25న ఢిల్లీలో సమావేశం జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ సమావేశం ఇరు రాష్ట్రాలు తీసుకున్న నిర్ణయంపై చర్య తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలవరం బ్యాక్ వాటర్‌పై ఉమ్మడి సర్వే

..మిగతా 2లో



## గన్నవరం ఘటనలో రెచ్చగొట్టింది ఎవరు?

పట్టాభి గన్నవరం ఎందుకు వెళ్ళారు..?

వాళ్లే అరాచకాలు సృష్టించి మమ్మల్ని బాధ్యులను చేసే కుట్రలు

ప్రభుత్వ సలహాదారు సజ్జల



**అమరావతి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** గన్నవరం ఘటన కృష్ణా జిల్లా రాజకీయాల్లో కాకరేపుతోంది. ఈ ఘటనపై రాజకీయం దుమారం రేగుతోంది.. వైసీపీ నేతపై టీడీపీ.. తెలుగుదేశం పార్టీపై వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు ఆరోపణలు గుప్పించుకుంటున్నారు.. అయితే, అసలు గన్నవరంలో రెచ్చగొట్టింది ఎవరు? అని ప్రశ్నించారు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి. వాళ్లే అరాచకాలు సృష్టించి మా పార్టీని బాధ్యులను చేయాలనే కుట్ర జరుగుతోంది.. గన్నవరం కేంద్రంగా రెండు,

..మిగతా 2లో

## ఏపీలో అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుంది

బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్




**అమరావతి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తుందని ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ స్పష్టం చేశారు. విజయవాడలో రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడిన ఆయన.. తెలంగాణ డెవలప్‌మెంట్ మోడల్ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని, తెలంగాణ డెవలప్మెంట్ మోడల్‌నే ఏపీలో అమలు

..మిగతా 2లో

## హోరాహోరీగా ఢిల్లీ మేయర్ ఎన్నిక

కొత్త మేయర్‌గా షెల్లీ ఒబెరాయ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశ రాజధాని ఢిల్లీలో హోరాహోరీగా జరిగిన మేయర్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి రేఖా గుప్తాపై 34 ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ గెలుపొందారు. మొత్తం 266 ఓట్లు పోల్ కాగా.. షెల్లీ ఒబెరాయ్‌కు 150 ఓట్లు; రేఖా గుప్తాకు 116 ఓట్లు వచ్చాయి. దీంతో ఢిల్లీ మున్సిపల్

..మిగతా 2లో

## విజయసాయిరెడ్డికి ప్రతిష్టాత్మక సన్సద్ రత్న అవార్డు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22, మనం బ్యూరో:** రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత సారధ్యం వహిస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (రవాణా, పర్యాటకం, సాంస్కృతిక వ్యవహారాలు)కి ప్రతిష్టాత్మక సన్సద్ రత్న (పార్లమెంటు రత్న)-2023 అవార్డు వరించింది. సన్సద్ అవార్డుకు ఎంపికైన వారిలో 8 మంది లోక్‌సభ సభ్యులు, 5 మంది రాజ్యసభ సభ్యులు, 2 పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు, ఒక లైఫ్ టైం అవార్డు గ్రహీత ఉన్నారు. ప్రధాని మోదీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అవార్డుకు ఎంపికైన సహచర పార్లమెంటేరియన్లకు అభినందనలు తెలుపుతూ బుధవారం ప్రకటనలు విడుదల చేశారు. ఎంపికైన సభ్యులు, కమిటీలు పార్లమెంటు ప్రొసీడింగ్స్ మరింత అర్థవంతంగా, సుజావుగా సాగేలా సహకరిస్తారని భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.



## చంద్రబాబును అన్ని సామాజిక వర్గాలు కలిసి తరిమికొడతాయి

మంత్రి మేరుగ నాగార్జున

2



## కార్యకర్తలకు బీమా

పవన్ కల్యాణ్ రూ.కోటి విరాళం

2



**మంచిమాట**

జీవితం అనే యుద్ధంలో గెలవడానికి ధైర్యాన్ని మించిన ఆయుధం లేదు.

శుభోదయం

## భారత్‌లో ఐటీ సర్వే.. బీబీసీకి అండగా బ్రిటన్

లండన్: మీడియా సంస్థలకు స్వేచ్ఛ ముఖ్యమంటూ ప్రముఖ సంస్థ బీబీసీని యూకే ప్రభుత్వం గట్టిగా సమర్థించింది. భారత్‌లో ఆ సంస్థకు చెందిన ఢిల్లీ, ముంబయి కార్యాలయాల్లో జరిగిన ఐటీ సర్వే నేపథ్యంలో దానికి అండగా నిలిచింది.'మేం బీబీసీకి అండగా నిలబడతాం. దానికి నిధులు అందిస్తాం. బీబీసీ ప్రపంచ వ్యాప్తంగా అందిస్తున్న సేవలను ముఖ్యమైనవని మేం భావిస్తున్నాం. ఆ సంస్థకు ఆ మాత్రం సంపాదకీయ స్వేచ్ఛ ఉండాలని మేం కోరుకుంటున్నాం. ఆ మీడియా సంస్థ లేబర్, టోరీ పార్టీలను కూడా విమర్శిస్తుంది. ఇక్కడ స్వేచ్ఛే ముఖ్యం. భారత ప్రభుత్వంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మన స్నేహితులకు దాని ప్రాముఖ్యతను వివరించగలగాలి' అని టోరీ ఎంపీ డేవిడ్ రుట్లే అన్నారు. భారత్‌లో ఆ సంస్థపై జరిగిన సర్వేను ఉద్దేశించి అడిగిన ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు.2002లో గుజరాత్‌లో చోటుచేసుకున్న అల్లర్లకు సంబంధించి.. 'ఇండియా: ది మోదీ క్వశ్చన్' పేరుతో బీబీసీ డాక్యుమెంటరీని రూపొందించింది. ఇది తీవ్ర దుమారాన్ని రేపింది. అలాగే దీనిని నిరోధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారం ఇప్పటికే సుప్రీంకోర్టుకు చేరుకుంది. ఇదే సమయంలో ముంబయి, ఢిల్లీ బీబీసీ కార్యాలయాల్లో ఆదాయపు పన్ను అధికారులు 59 గంటల పాటు సర్వే నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. దాంతో కొంతమంది బీబీసీ సిబ్బంది సర్వే జరుగుతున్నంత సేపు అక్కడే ఉండాల్సి రావడంపై ప్రతిపక్ష లేబర్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇంతకుముందు బీబీసీ డాక్యుమెంటరీపై భారత విదేశాంగ మంత్రి స్పందించారు. బీబీసీ డాక్యుమెంటరీ యాదృచ్ఛికంగా చేసింది కాదని.. రాజకీయ ప్రోద్బలంతోనే ఆ లఘుచిత్రం నిర్మించారన్నారు. రాజకీయాలు కొన్నిసార్లు విదేశాల నుంచి జరుగుతాయన్న ఆయన.. రాజకీయ క్షేత్రంలోకి వచ్చేందుకు ధైర్యంలేని కొందరు వ్యక్తులు మీడియా ముసుగులో ఇటువంటి రాజకీయాలు చేస్తారని ఆరోపించారు.

## బీజేపీ గెలుపు కోసమే టీఎంసీ ప్రయత్నం

(మొదటిపేజీ తరువాయి)

అనుసరిస్తున్న పద్ధతులను కూడా చూస్తున్నారు. గోవా అసెంబ్లీ ఎన్నికల కోసం భారీగా ధనం వెచ్చించింది ఆ పార్టీ. ఆ ఆలోచన బీజేపీకి కలిసొచ్చింది. ఇప్పుడు మేఘాలయాలోనూ అదే వైఖరి అవలంభిస్తోంది టీఎంసీ. మేఘాలయాలో బీజేపీని బలోపేతం చేయడానికి, అధికారంలోకి తేవడానికే టీఎంసీ తీవ్రంగా యత్నిస్తోంది అని ఆరోపించారాయన. అలాగే..బీజేపీది అణచివేత ధోరణి గల పార్టీగా అభివర్ణించిన రాహుల్ గాంధీ. ఆ పార్టీ తనకు ప్రతీది తెలుసని, ఎవరినీ గౌరవించదని చెప్పారు. అందుకే సమిష్టిగా బీజేపీ–ఆరెస్సెస్‌లపై పోరాడాలని ఆయన బహిరంగ సభకు హాజరైన ప్రజానీకానికి పిలుపు ఇచ్చారు. బీజేపీ నుంచి మేఘాలయ భాష, సంస్కృతి, చరిత్రకు హాని జరగకుండా కాంగ్రెస్ పార్టీ కాపాడుతుందని చెప్పారాయన. అలాగే మేఘాలయా ప్రభుత్వం పీకలలోతు అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారాయన. ఇదిలా ఉంటే ఫిబ్రవరి 27వ తేదీన మేఘాలయా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. కౌంటింగ్, ఫలితాలు మార్చి 2వ తేదీన వెల్లడికానున్నాయి.

## 2024లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

(మొదటిపేజీ తరువాయి)

నన్ను తాకలేరని అన్నారని, ప్రజాస్వామ్యవాది ఎవరూ ఇలా అనరని, మీరు ప్రజాస్వామ్యంలో ఉన్నారు, నియంత కాదని గుర్తుంచుకోవాలని సూచించారు. మీరు ప్రజలతో ఎన్నుకయ్యారు, వారే మీకు తగిన గుణపాఠం చెబుతారని నాగాలాండ్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన అన్నారు. 2024లో కేంద్రంలో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం వస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు కాంగ్రెస్ నాయకత్వం వహిస్తుందని, ఇతర పార్టీలో మాట్లాడుతున్నామని, ఒక వేళ కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఉండవని ఆయన అన్నారు. ప్రతీ పార్టీతో అభిప్రాయం పంచుకుంటున్నామని తెలిపారు. బీజేపీకి వచ్చే ఎన్నికల్లో మెజారిటీ రాదని, కాంగ్రెస్ తో పాటు మిత్రపక్షాలన్నీ కలిసి మెజారిటీ సాధిస్తాం అని అన్నారు. 100 మంది మోదీలు, అమిత్ షాలు వచ్చినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన ఖర్గే స్పష్టం చేశారు.

## పోలీస్ స్టేషన్లలో సీసీటీవీలు తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకో వాల్సి వస్తుందని న్యాయమూ ర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సంజయ్ కరోల్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం పేర్కొం ది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తో సహా దర్యాప్తు సంస్థల కార్యాలయాలలో సీసీటీవీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలను అమ ర్చాలని 2020లో న్యాయస్థానం నిర్దేశించింది. ఈ విషయంలో అమికస్ క్యూరీగా నియమితులైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే, 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఇంకా సమ్మతి నివేదికలను దాఖలు చేయలేదని న్యాయస్థానానికి తెలిపారు. తాజాగా దేశవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లలో సీసీటీవీలు ఏర్పాటు చేయాలని న్యాయస్థానం ఆదేశించడం గమనార్హం. వచ్చే నెలాఖరులోగా ఇక్కడి సీబీఐ ప్రధాన కార్యాలయంతో పాటు బ్రాంచ్ కార్యాలయాల్లోనూ సీసీటీవీలను ఏర్పాటు చేస్తామని, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, సీరియస్ ఫ్రాడ్స్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అన్ని కార్యాలయాలు ఇప్పటికే నిబంధనలను పాటించాయని కేంద్రం కోర్టుకు తెలిపింది. ఎన్ఐఏ కార్యాలయాల్లో స్థాపనల కోసం సీసీటీవీల సేకరణకు ఆమోదం లభించిందని, ఈ ఏడాది చివరి నాటికి కసరత్తు ముగుస్తుందని తెలిపింది. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్లో మిగిలిన కార్యాలయాల్లో సీసీటీవీల ఏర్పాటుకు మే వరకు సమయం కావాలని కోరింది. ఢిల్లీలోని పోలీస్ స్టేషన్ల విషయానికొస్తే, మరో 2,000 సీసీటీవీల అవసరం ఉందని, ప్రస్తుతం 1,941 సీసీటీవీలను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉందని కేంద్రం తెలిపింది. డిసెంబర్ 2020లో జస్టిస్ ఆర్ఎఫ్ నారిమన్ నేతృత్వంలోని ధర్మాసనం, కస్టడీ టార్చర్కు సంబంధించిన కేసును విచారిస్తున్నప్పుడు, దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ప్రతి పోలీసు స్టేషన్లో, అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, ప్రధాన ద్వారం, లాకప్లు, కారిడార్లు, లాబీ, రిసెప్షన్తో పాటు లాక్–అప్ రూమ్ల వెలుపల కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది.

## చంద్రబాబును అన్ని సామాజిక వర్గాలు కలిసి తరిమికొడతాయి

**అమరావతి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** ఏపీ మంత్రి మేరుగ నాగార్జున తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్ని సామాజిక వర్గాలు కలిసి.. చంద్రబాబును తరిమికొడతాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో సామాజిక విప్లవానికి సీఎం జగన్ తెర తీశారని చెప్పిన ఆయన.. శాసనమండలిలో 44 మందిలో 33 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉండబోతున్నారని అన్నారు. 'దళితుల్లో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా' అని చంద్రబాబు అనలేదా? బీసీల తోకలు కట్ చేస్తామన్నది చంద్రబాబు కాదా? మంత్రివర్గ కూర్పు సమయంలో మైనార్టీలు చంద్రబాబుకు గుర్తుకు రాలేదా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో సామాజిక రణరంగం రాబోతుందని జోస్యం చెప్పారు. మా జాతులన్నీ చంద్రబాబు భరతం పడతాయని.. ఆయన్ను సామాజికంగా వెలివేయాలని ధ్వజమెత్తారు. అంతకుముందు.. దళితుల గురించి మాట్లాడే అర్హత నారా లోకేష్కు లేదని మేరుగ నాగార్జున విరుచుకుపడ్డారు. సబ్ప్లాన్ అంటే లోకేష్కు అసలు తెలుసా? అని ప్రశ్నించారు. పాదయాత్రలో జనం లేక లోకేష్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. దళితులను మోసం చేసిన చరిత్ర.. దళితుల నిధులను పక్కదారి పట్టించిన ఘనత చంద్రబాబుదేనని మండిపడ్డారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు సబ్ప్లాన్ను అమలు చేశారని, కానీ చంద్రబాబు వాటిని నాశనం చేశాడని ఆరోపించారు. దళితుల అభ్యున్నతికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని.. ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ ప్లాన్ కింద నిధులు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, పేదలకు ఇంగ్లీష్ మీడియం విద్య, ఇళ్ల పట్టాలు రాకుండా చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. గతంలో ఎస్సీలకు రుణాలు పేరుతో అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. చంద్రబాబు హయాంలో దళితులపై జరిగిన దాడులపై చర్చించడానికి తాను సిద్ధమేనని ఛాలెంజ్ చేశారు.

# దుర్మార్గుల పీడ నుంచి రాష్ట్రాన్ని కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

జగన్ వారిని పావులుగా వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద వ్యక్తిగతంగా కేసు పెట్టేందుకు అర్హత లేకపోయినా.. క్రిస్టియన్ అయిన గన్నవరం సీఐ కనకారావుతో అట్రాసిటీ కేసు పెట్టించి చట్ట ఉల్లంఘనకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ ఘటనను బట్టి పోలీసు వ్యవస్థ ద్వారా తప్పుడు కేసులు ఏ స్థాయిలో పెడుతున్నారో అర్థం అవుతుందని దుయ్యబట్టారు. గన్నవరం దాడులకు స్థానిక ఎమ్మెల్యే వ్యూహరచన చేయగా.. ఆయన వ్యక్తిగత సహాయకుడు, సంకల్ప సిద్ధి స్కామ్‌లో ప్రధాన నిందితుడు ఓరుపల్లి రంగా దాడుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడని ఆరోపించారు. ప్రజల నుంచి రూ.1100 కోట్లు అక్రమంగా వసూలు చేసి వారిని మోసం చేసిన సంకల్ప సిద్ధి స్కామ్‌లో ఇతను నిందితుడని పేర్కొన్నారు.

**గన్నవరంలో కొత్త కుట్రకు తెరలేపారు..**

గన్నవరం ఘటనలో బాధితులైన తెలుగుదేశం నేతలనే నిందితులుగా చేయడం దారుణమని చంద్రబాబు మండిపడ్డారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు, పోలీసు టార్చర్ అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇందుకు గన్నవరం విధ్వంసం, తరువాత పరిణామాలు తాజా ఉదాహరణ అని పేర్కొన్నారు. బాధితులనే నిందితులుగా మార్చి, జైలుకు పంపిన వైనంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నారు. జగ్గంపేట, పెద్దాపురంలో తన పర్యటనల అనంతరం.. ప్రజా స్పందన చూసి భయపడిన ఈ ప్రభుత్వం అనపర్తి సభకు అడ్డంకులు సృష్టించిందని ధ్వజమెత్తారు. ఆంక్షలు, నిర్బంధాలు ఉన్నా దండి మార్చ్ స్పూర్తితో అద్భుతంగా జరిగిన అనపర్తి సభతో ఉలిక్కిపడిన జగన్... గన్నవరంలో కొత్త కుట్రకు తెరలేపాడని దుయ్యబట్టారు.

**ఆధారాలు దొరికినా కారకులపై చర్యలేవి?**

హింసాత్మక ఘటనలతో ప్రజల, ప్రతిపక్షాల గొంతు నొక్కకపోతే ఇక లాభం లేదని భావించి.. గన్నవరం విధ్వంసానికి పాల్పడ్డాడని చంద్ర బాబు ఆరోపించారు. గన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలను, సంకల్ప సిద్ధి స్కాంలో అక్రమాలను గన్నవరం టీడీపీ బీసీ నేత దొంతు చిన్నా ప్రశ్నించినందునే దాడులకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజంతా వైసీపీ మూకలు దాడులు చేస్తున్నా పోలీసులు తమ బాధ్యతలు వదిలేశారని విమర్శించారు. దాడుల ఘటనలన్నీ అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయినా... పక్కా ఆధారాలు దొరికినా కారకులపై చర్యలు లేవని మండిపడ్డారు. యావత్ సమాజం విస్తుపో యేలా బాధితులైన టీడీపీ కార్యకర్తలపైనే హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారని దుయ్యబట్టారు. కత్తులు, కర్రలు, ఇనుప రాడ్లు, రాళ్లతో వైకాపా శ్రేణులు, వారికి నాయకత్వం వహిస్తున్న గూం డాలు స్వైర విహారం చేసినా పోలీసులు వారిని కనీసం నిలువరిం చేందుకు ప్రయత్నించలేదని ఆక్షేపించారు. ఘటనలో 40 మందికి పైగా తెదేపా నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వారిలో కొందరిని పోలీసు కస్టడీలో దారుణంగా హింసించారని చంద్రబాబు ఆరోపించారు.

**దుర్మార్గుల పీడ నుంచి రాష్ట్రాన్ని కాపాడాలి..**

తెలుగుదేశం నేతలనే బెదిరించి, టార్చర్ పెట్టి.. వారిపైనే పోలీసులు తప్పుడు ఆరోపణలతో చివరకు జైల్లో పెట్టారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వమే స్వార్ధ ప్రయోజనాల కోసం సమస్యలు సృష్టిస్తుందని, ఇందులో కొంత మంది కళంకిత పోలీసు అధికారులు భాగస్వాములు కావడం విచారకరమన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ఈ ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందన్నారు. తద్వారా ప్రభుత్వాన్ని ఎవరూ ఎదిరించకూడదనే భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాద విధానాన్ని విస్తృత పరచడం ద్వారా వచ్చే ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనేది వారి కుట్ర అని ఆరోపించారు. బాధ్యత కలిగిన నేతగా ప్రజలను చైతన్యపరిచి... ఈ రాష్ట్రాన్ని దుర్మార్గుల పీడ నుంచి కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ధర్మానికి, అధర్మానికి... ప్రజాస్వామ్యానికి, నియంత పోకడలకు మధ్య యుద్ధం జరుగుతోందని చంద్రబాబు వెల్లడించారు.

# కార్యకర్తలకు బీమా

**అమరావతి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు బీమా సౌకర్యం అందిస్తోంది జనసేన పార్టీ.. రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, ప్రమాదం జరిగినప్పుడు వైద్య ఖర్చులకు రూ.50 వేల వరకు బీమా సదుపాయం అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో, 2022–23 సంవత్సర కాలానికి జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తల బీమా ప్రీమియంను పవన్ కల్యాణ్ చెల్లించారు. ఇక, వార్షిక సంవత్సరం ముగిసిన కొత్త 2023–24 ఫైనాన్షియల్ ఇయర్ ప్రారంభం కానుండడంతో.. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కోటి రూపాయలు విరాళంగా ఇచ్చారు.

హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో రూ.కోటి చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, కోశాధికారి కేవీ రత్నంకు అందజేశారు. పార్టీ క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ నమోదు, వారికి ప్రమాద బీమా చేయించే నిమిత్తం గత రెండేళ్లుగా ఏటా రూ.కోటి చొప్పున విరాళాన్ని అంద జేస్తూ వచ్చారు పవన్ కల్యాణ్ ఇక, మూడో ఏటా తనవంతుగా కోటి రూపాయల విరాళాన్ని ఇచ్చారు.. ఈ సందర్భంగా జనసేనాని మాట్లాడుతూ.. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాలుపంచుకుంటున్న పార్టీ వాలంటీర్లకు అభినందనలు తెలిపారు.. కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్న జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు ఇదే స్పూర్తిని కొనసాగించాలని ఆకాక్షించారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. కాగా, జనసేనతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తున్న విషయం విదితమే. మరోవైపు.. ఫోన్ ద్వారా కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది జనసేన పార్టీ.. కొత్తగా క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించుకోవడానికి ఆసక్తి ఉన్న వారు, క్రియాశీలక వాలంటీర్లుగా బాధ్యత చేపట్టాలనుకునేవారు 08069932222 నంబర్‌కు కాల్ చేసి.. బీప్ సౌండ్ తరువాత మీ పేరు, నియోజకవర్గం పేరు చెప్పాలని జనసేన సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.

# ఏపీలో అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

చేస్తామని అన్నారు. ఏపీకి ఎన్నో సమస్యలున్నాయని.. బీజేపీ ప్రభుత్వం ఏపీకి ఎంతో అన్యాయం చేసిందని ఆరోపించారు. ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పుకోలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం నిర్మాణంలోనూ కేంద్రం సహకారం రావడం లేదన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, బీజేపీని ఎదుర్కొనే శక్తి కాంగ్రెస్ పార్టీకి లేదని పేర్కొన్నారు. 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో కేసీఆర్ ముందుకొచ్చారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత ఏపీలో ఎన్నో సమస్యలు తలెత్తాయని.. ఇంతవరకు రాజధాని లేదని, పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదని తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చలేదని.. దుగ్గరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వేజోన్ విషయంలోనూ కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.

విజయవాడ, వైజాగ్ నగరాల్లో ఇప్పటికీ మెట్రో రైలు సౌకర్యం లేదన్న ఆక్షన్ను.. దక్షిణాదిపై కేంద్రం సవతి ప్రేమ చూపిస్తోందని ఆరోపిం చారు. వీటిపై కేంద్రాన్ని నిలదీసిన వాళ్లు ఎవరూ లేరని.. కేసీఆర్ ఒక్కరే ప్రశ్నిస్తున్నారని అన్నారు. నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. ప్రస్తుతం దేశంలో బీజేపీకి ప్రత్యామ్నాయ పార్టీ అవసరం ఉందని.. ప్రత్యామ్నాయ పార్టీగా బీఆర్ఎస్ అవతరిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని రాష్ట్రాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని అన్నారు. దేశంలో స్వశక్తితో బీఆర్ఎస్ బలమైన పార్టీగా రాబోయే ఎన్నికల్లో చూస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## వికీపీడియా ఎఫెక్ట్..

**ముంబయి, ఫిబ్రవరి 22:** హిండెన్‌బర్గ్ నివేదికతో ప్రారంభమైన అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల పతనం ఇంకా కొనసాగుతూనే ఉంది. మధ్యలో అక్కడక్కడా కనిష్ఠాల వద్ద ఉపశమన ర్యాలీ వస్తున్నప్పటికీ.. ఎప్పటికప్పుడు వెలువడుతున్న కొత్త వార్తలు షేర్లను మరింత దిగజార్చుతున్నాయి. తాజాగా మంగళవారం వెలువడిన వికీపీడియా ఆరోపణలు ఈరోజు షేర్లను భారీగా కుంగదీశాయి. గత రెండు వారాల్లోనే ఈరోజు అతిపెద్ద నష్టాన్ని నమోదు చేశాయి.

**రూ.11 లక్షల కోట్లు ఆవిరి..**

వికీపీడియా ఆరోపణలకు ఈరోజు స్టాక్ మార్కెట్లలోని బలహీనత కూడా జతైంది. దీంతో 'అదానీ' కంపెనీ షేర్ల అమ్మకాలు మరింత ఊపందుకున్నాయి. ఈ ఒక్కరోజే గ్రూప్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.51,294 కోట్ల వరకు ఆవిరైనట్లు అంచనా. అదానీ ఎంటర్‌ప్రైజెస్ అత్యధికంగా 10.4 శాతం నష్టపోయింది. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్, అదానీ విల్మర్, అదానీ గ్రీన్ 5 శాతం నష్టపోయి లోయర్ సర్క్యూట్‌ని తాకాయి. హిండెన్‌బర్గ్ నివేదిక విడుదలైన తర్వాత జనవరి 25 నుంచి షేర్ల పతనం ప్రారంభమైంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.11 లక్షల కోట్లకు పైగా కరిగిపోయింది. దాదాపు నెల వ్యవధిలో 60 శాతానికి పైగా విలువ ఆవిరైంది.

**సెబీ ఆరా..**

హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై మార్కెట్ నియంత్రణా సంస్థ సెబీ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది. తాజాగా అదానీ కంపెనీలు తీసుకున్న రుణాలు, జారీ చేసిన సెక్యూరిటీలపై రేటింగ్స్‌ను తెలియజేయాలని దేశీయ రేటింగ్ సంస్థలను సెబీ ఆదేశించింది. షేర్ల పతనం ప్రారంభమైన తర్వాత ఇన్వెస్టర్లు, నియంత్రణా సంస్థల్లో విశ్వాసం నింపడం కోసం అదానీ గ్రూప్ అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఇప్పటికే కొన్ని రుణాలను ముందస్తుగా చెల్లించింది. ఈ నేపథ్యంలో రుణాలపై రేటింగ్‌ను తెలియజేయాలని సెబీ కోరింది. ఇది కూడా ఈరోజు షేర్ల కదలికలపై ప్రభావం చూపింది.

**కొత్త ప్రాజెక్టుల జోలికి వెళ్లబోం..**

మరోవైపు ముంద్రాలో ఏర్పాటు చేయాలనుకున్న భారీ ప్లాంట్ నిర్మాణ ప్రణాళికలను పునఃసమీక్షించనున్నట్లు అదానీ గ్రూప్ సీఎఫ్ఓ జుగేశిందర్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం గ్రూప్ కంపెనీలు ఎదుర్కొంటున్న ఒడుదొడుకుల నేపథ్యంలో కొత్త ప్రాజెక్టులనూ చేపట్టబోమని ప్రకటించారు. మరోవైపు అదానీ ఎంటర్ప్రైజెస్ ఎలాంటి కొత్త రోడ్డు ప్రాజెక్టులకు బిడ్లు దాఖలు చేయబోదని తెలిపారు. ఈ పరిణామం కూడా షేర్ల నష్టాల్లో భాగమైంది. ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నాయని జుగేశిందర్ తెలిపారు.

**ఎస్‌బీఐ ఎంఎఫ్‌కు రూ.1,000 కోట్లు**

అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ రూ.1,500 కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించింది. రూ.1,000 కోట్లు ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్‌కు, రూ.500 కోట్లు ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్‌కు చెల్లించింది. దీంతో తమకు చెల్లించాల్సిన మొత్తాన్ని అదానీ గ్రూప్ చెల్లించేసిందని ఎస్‌బీఐ ఎంఎఫ్ ప్రకటించింది. ఇక తమకు అదానీ గ్రూప్ ఎలాంటి బకాయి లేదని తెలిపింది.

## హోరాహోరీగా ఢిల్లీ మేయర్ ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేషన్‌లో ఆప్ శ్రేణులు సంబరాల్లో మునిగితేలాయి. కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించిన ఈ ఎన్ని కల్లో కొత్త మేయర్‌గా ఎన్నికైన షెల్లీ ఒబెరాయ్‌కు ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, డిప్యూ టీ సీఎం మనీశ్ సిసోడియా అభినందనలు తెలిపారు. ''ప్రజలు గెలిచారు. ఢిల్లీ మున్సి పల్ ఎన్నికల్లో ఆప్‌ను గెలిపించిన కార్య కర్తలు, ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞ తలు. ఆప్ తొలి మేయర్ షెల్లీ ఒబెరాయ్‌కు హృదయపూర్వ అభినందనలు'' అని ట్వీట్ చేశారు.

**అసలేం జరిగింది..?**

గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో ఆప్ ఘన విజయం సాధించించిన విషయం తెలిసిందే. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్(126)ను దాటి.. ఏకంగా 134 స్థానాలను కైవసం చేసుకుంది. మెజారిటీ ప్రకారం మేయర్ పదవి ఆప్‌కే దక్కే అవకాశాలు ఉంటాయి. కానీ, లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్లతో ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి దారితీసింది. అయితే దీన్ని ఆప్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ క్రమంలోనే ఆప్, బీజేపీ మధ్య వాగ్వాదం జరిగి ఈ ఎన్నిక ప్రక్రియ మూడుసార్లు వాయిదా పడింది. దీంతో మేయర్ ఎన్నికను బీజేపీ అడ్డుకుంటోందని ఆరోపిస్తూ ఆప్ మేయర్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికలో నామినేటెడ్ సభ్యులు ఓటు వేయరాదని తేల్చి చెప్పింది. అంతేగాక, దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశానికి 24 గంటల్లో నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. దీంతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం బుధవారం నిర్వహించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతించడంతో తొలి సమావేశంలోనే మేయర్ ఎన్నిక నిర్వహించగా ఆప్ విజయం సాధించడంతో 15 ఏళ్ల తర్వాత తొలిసారి బీజేపీ నుంచి మేయర్ పీఠం చేజారినట్టయింది.

**ఎవరీ షెల్లీ ఒబెరాయ్?**

షెల్లీ ఒబెరాయ్ కాలేజీ ప్రొఫెసర్. ఢిల్లీ యూనివర్సిటీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గానూ పనిచేస్తున్నారు. ఆమె వయస్సు 39 ఏళ్లు. ఇండియన్ కామర్స్ అసోసియేషన్‌లో శాశ్వత సభ్యురాలు కూడా. హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన ఆమె.. ఇగ్నో నుంచి స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్‌తో పీహెచ్‌డీ పూర్తి చేశారు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన దిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో పటేల్ నగర్ వార్డు నుంచి బరిలో దిగి తొలిసారి కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఆమెను ఆప్ మేయర్ అభ్యర్థిగా బరిలో దించగా.. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో షెల్లీ ఒబెరాయ్.. బీజేపీ అభ్యర్థి రేఖా గుప్తాపై విజయం సాధించారు.

## లా నేస్తం నిధుల విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ఆరు నెలలకు ఒకసారి చొప్పున సంవత్సరానికి 2 దఫాలుగా నిధులు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. వారి అవసరాలు తీర్చుకునేలా వారికి ఉపయోగపడుతుందని రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేశామన్నారు. దాదాపు రూ.25 కోట్ల మేర లాయర్లకు కొవిడ్ సమయంలో మంచి జరిగిందన్నారు. అత్యంత పారదర్శకంగా దీన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఆధీకృత వెబ్సైట్లలో దరఖాస్తు చేసుకోవచ్చని.. సంతృప్త స్థాయిలో దీన్ని అమలు చేస్తున్నామని, ఒక్కరు కూడా మిస్ కాకూడదనే ఉద్దేశంతో అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. మంచి జరగాలనే తపన, తాపత్రయంతో పాదయాత్రలో మాట ఇచ్చామని.. దాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు అడుగులు వేస్తున్నామని జగన్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మంచిని పొందుతున్న లాయర్లు, పేదవాడిపట్ల అదే అంకిత భావాన్ని చూపాలని కోరుతున్నానని ఆకాంక్షించారు. మీమీ వృత్తుల్లో మరింత రాణించాలని మనసారా కోరుకుంటున్నానని న్యాయవాదులను ఉద్దేశించి వెల్లడించారు.

## ఉమ్మడి సర్వే పనులను త్వరగా పూర్తిచేయండి

(మొదటిపేజీ తరువాయి)

పనులను త్వరితగతిన పూర్తిచేయాలని తెలుగు రాష్ట్రాలను ఆదేశించింది. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమన్వయం చేసుకోవాలని సూచించింది కేంద్ర జలశక్తి శాఖ. కాగా, పోలవరం ప్రాజెక్టును మార్చి 2024 కల్లా పూర్తి చేయాలన్నది లక్ష్యంగా పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు ప్రకటించిన విషయం విదితమే.. దీని కోసం జూన్ 2024 కల్లా డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్ పూర్తి చేయాలన ఆదేశాలు జారీ చేశారు.. అయితే, గోదావరి నదికి ఇటీవల వచ్చిన వరదల కారణంగా కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు.. గతంలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి కావడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న గడువులోగా పోలవడం పూర్తికవాడం కష్టమేనని కేంద్రం ప్రకటించిన విషయం విదితమే.. పోలవరం ప్రాజెక్టు 2024 మార్చి నాటికి, ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్‌ను 2024 జూన్ నాటికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేయబడిందని.. కానీ, గోదావరిలో పెద్ద వరదల కారణంగా ప్రతిపాదిత షెడ్యూల్లో కొంత జాప్యం జరిగే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు.

## గన్నవరం ఘటనలో రెచ్చగొట్టింది ఎవరు?

(మొదటిపేజీ తరువాయి)

మూడు రోజులుగా అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నాయి.. టీడీపీ ఆలోచన లోనే ధర్మ యుద్ధానికి దూరం.. షార్ట్ కట్స్ వెతుకుతుంది. ప్రచారం కోసం తాపత్రయపడుతుందని విమర్శించారు. రిమోట్ కంట్రోల్ ద్వారా వ్యవస్థలను మీడియా ద్వారా మేనేజ్ చేయగలం అని గుర్తించిన వ్యక్తి ఓ మీడియా సంస్థ అధినేత అంటూ మండిపడ్డారు. ఆయన విపరీత ఆలోచనా ధోరణి మరింత వికృత రూపం దాల్చింది.. నేనే ప్రపంచాన్ని శాసించాలనే స్వభావంతో ఉన్నారు.. దాని విష ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లో కనిపిస్తుందన్నారు. రౌడీయిజం, మీడియా టెర్రరిజం కలిస్తే ఆర్డీఎక్స్ కంటే ప్రమాదం అన్నారు సజ్జల. రాష్ట్రంలో రోజూ ఈ సవాలు విసురుతూనే ఉన్నారు. అధికారంలో ఉన్న వారి శల్య పరీక్ష చేయటం వీరి అలవాటు.. టీడీపీ శిక్షణా శిబిరంలో వాళ్ళ ఎమ్మెల్సీ చెంగల్రాయుడు.. చంద్రబాబు సమక్షంలో ఏ రకంగా మాట్లాడారో చూస్తే అది స్పష్టంగా అర్థం అవుతుంది. అబద్ధాలు చెప్పి న్యాయ వ్యవస్థను ఎలా తప్పుదారి పట్టించాలో చెబు తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూతులు మాట్లాడిన తర్వాతే చంద్రబాబు.. పట్టాభిని ఆంబోతును మేపినట్లు మేపుతున్నాడని ఫైర్ అయ్యారు.. బూతుల్లో పోటీ పడితే డిస్టింక్షన్ వస్తుందన్నారు.. అసలు గన్నవరం ఘటన జరగకుండా ఉండాల్సిందన్న ఆయన.. మేం సమర్ధించటం లేదు.. కానీ, రెచ్చగొట్టింది ఎవరు? అని ప్రశ్నించారు.. విజయవాడలో ఉండే పట్టాభి గన్నవరం ఎందుకు వెళ్ళాల్సి వచ్చింది? అని నిలదీశారు. వాళ్లు మాట్లాడిన మాటలకు వల్లభనేని వంశీయే స్వయంగా వెళ్లాల్సిన పరిస్థితి.. కానీ, వంశీ వెళ్లకపోవటమే సంయమనం పాటించటంగా తెలిపారు. పోలీసులు టీడీపీ హయాంలో ఉన్నట్లు ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదన్నారు.

## ఆర్జిత సేవా టికెట్ల కోసం పోటెత్తిన భక్తులు
## టీటీడీ వెబ్‌సైట్ సర్వర్ డౌన్

**తిరుమల, ఫిబ్రవరి 22 (మనం న్యూస్):** ఆన్‌లైన్‌లో తిరుమల శ్రీవారి ఆర్జిత సేవాటికెట్ల జారీకి సంబంధించి బుధవారం సాంకేతిక సమస్యలు తలెత్తడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవల టికెట్లను ఈరోజు సాయంత్రం 4గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ముఖ్యంగా వెబ్‌సైట్ తరచూ హ్యాంగ్ అవడం, ఓపెన్ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.అదే సమయంలో మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన ఆర్జిత సేవా టికెట్ల ఆన్‌లైన్ లక్కీ డిప్ నమోదు ప్రక్రియను కూడా టీటీడీ ఈరోజే ప్రారంభించింది. దీంతో 3 నెలలకు సంబంధించి ఆర్జిత సేవా టికెట్లను బుక్ చేసుకునేందుకు భక్తులు భారీగా వెబ్‌సైట్లోకి ప్రవేశించడంతో సామర్థ్యం లేక సర్వర్ డౌన్ అయింది.

## మార్కెట్ యార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం



ముద్దనూరు, ఫిబ్రవరి 22,మనం న్యూస్: ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఉమాదేవి అధ్యక్షతన ఎర్రగుంట్ల వ్యవసాయం మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయం బుధవారం నాడు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది.ఈ మీటింగ్ లో మార్కెట్ యార్డ్ సెక్రటరీ రత్నరాజు ఎర్రగుంట మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మద్దూరు హరి ప్రసాద్ రెడ్డి మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు అందరూ పాల్గొని మార్కెట్ యార్డ్ ముందంజలో ఉండే విధంగా అభివృద్ధి బాటలో తీసుకెళ్లే విధంగా చర్చించుకున్నట్లు ఛైర్మన్ తెలిపారు.

## పోలీసులకు మెడికల్ చెకప్




ముద్దనూరు, ఫిబ్రవరి 22, మనం న్యూస్: జిల్లా ఎస్ పి అంబురాజన్ ఆదేశాల మేరకు ముద్దనూరు అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ అవరణం నందు బుధవారం నాడు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి జిల్లా పోలీస్ యూనిట్ డాక్టర్ మేరీ సుజాత రావడం జరిగిందని, కొండాపురం,కలమల,తాళ్ళ ప్రొద్దుటూరు మరియు ముద్దనూరు పోలీసు సిబ్బంది మెడికల్ క్యాంప్ నందు చెకప్ చేయించుకొనడం జరిగిందని డాక్టర్ పోలీసులకు ఆరోగ్యం పట్ల పలు సూచనలు మరియు మందులు అందజేయడం జరిగిందని ఎస్ ఐ చంద్ర మోహన్ తెలిపారు.

## రంజాన్ మాసం కల్లా వజు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేయాలి..

**- ఈద్గా ప్రాంగణంలో ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి**

**- నిధులుతో జరుగుతున్న వజు ఖానా నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: పవిత్ర మైన రంజాన్ పండుగకు ముస్లిం మైనార్టీలు నిర్వహించే ప్రార్థనలకు వజు ఖానా నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి అందుబాటులోకి తేవాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని ముస్లిం మైనార్టీలు ప్రార్థనలు నిర్వహించే ఈద్గా ప్రాంగణంలోని ఎంపి మిథున్ రెడ్డి నిధులతో ఈద్గా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ పరువేక్షణలో




జరుగుతున్న వజు ఖానా నిర్మాణం పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈద్గా ప్రాంగణంలో వాకింగ్ టాక్,పచ్చదనాన్ని పెంపొంచెందుకు కృషి చేస్తానన్నారు. వారి వెంట మున్సిపల్ ఛైర్మన్ షేక్ ఫయాజ్ బాషా,వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్ లతో పాటు వైకాపా మైనార్టీ నాయకులు పాల్గొన్నారు .

## వీరభద్ర స్వామి భక్తులకు ఉచిత త్రాగునీరు

**- తాగునీటి బాటిల్స్ ను పంపిణీ చేసిన మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**



రాయచోటి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: బుదవారం నాడు రాయచోటి పట్టణంలో శ్రీభద్రకాళీ సమేత శ్రీవీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న తిరుణాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు త్రాగు నీరు ఇబ్బంది లేకుండా ఉచిత త్రాగునీరు బాటిల్స్ ను మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసిప్రసాద్ బాబు గారు ఆలయం దగ్గర ఏర్పాటుచేసి పంపిణీ చేయించారు.



## క్రీడలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇచ్చిన జగన్ ప్రభుత్వం..

**- యువత విద్యతో పాటు క్రీడలలో విశేషంగా రాణించాలి...**

**- ఈద్గా ప్రాంగణంలో క్రికెట్ క్రీడలను ప్రారంభించిన అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: క్రీడలకు వైసిపి ప్రభుత్వం ప్రత్యేక ప్రాముఖ్యతను కల్పించిందని అన్నమయ్య జిల్లా



వైఎస్సార్ సిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిఅన్నారు. రాయచోటి పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో బుధవారం అబుసిద్దిక్ ట్రావెల్స్ స్పాన్సర్షిప్ తో, వైకాపా మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలను స్థానిక మున్సిపల్ ఛైర్మన్ షేక్ ఫయాజ్ భాషా, వైస్ ఛైర్మన్ ఫయాజు రెహ్మాన్, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకులు పల్లపు రమేష్ లతో పాటు బేపారి మహమ్మద్ ఖాన్ తో కలిసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు.వీరికి స్థానిక వైకాపా నాయకులు,యువత ఘన స్వాగతం పలికారు.అనంతరం క్రీడా మైదానంలో క్రీడా కారులతో ముచ్చటించారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా బంతిని వేయగా ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి క్రీడాకారు లును ఉత్సాహ పరిచారు.ఎమ్మెల్యే టాస్ వేసి క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యువతలలో క్రీడా నైపుణ్యం నింపేందుకు అబుసిద్దిక్ ట్రావెల్స్ వారి సహకారంతో, బేపారి మహమ్మద్ ఖాన్ క్రికెట్ పోటీలను నిర్వహించడం చాలా అభినందనీయం అని అన్నారు.క్రీడలలో ఓటమి గెలుపులు సహజమేనని, ప్రతి క్రీడా కారునిలో క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. విజేతలకు మొదట బహుమతిగా రూ 50 వేలు,రెండవ బహుమతిగా రూ 30 వేలు అందచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఫయాజ్ అహమ్మద్, సాదక్ అలీ, షబ్బీర్,సుగవాసి శ్యామ్,జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు జాకీర్, నవరంగ్ నిస్సార్, కొలిమి ఛాన్ బాష , ఫయాజ్, రౌనక్,జిన్నా షరీఫ్, కో ఆప్షన్ సభ్యులు ఖాదరవల్లి,మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్, ఎక్స్ జెడ్పిటిసి హసన్ భాష,ఆరట్స్ శంకర్, మూస, కామ్రేడ్ షకీల్, కొత్తపల్లి ఇంతియాజ్ , విక్కీ ,అజ్మత్ ,ఫైరోజ్ ఖాన్, బేపారి జబివుల్ల్లా ఖాన్,అసద్ ఖాన్,ఖైజర్,రఫీ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర

**- మహోత్సవంలో పాల్గొని ప్రతేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి**



లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని లక్కిరెడ్డిపల్లెమండల పరిధిలోని అనంతపురం గ్రామములో వెలిసిన శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి అమ్మవారికి ప్రతేక పూజలు నిర్వహించారు, ఆలయ అధికారులు,ఆలయ ఛైర్మన్ సామల నరసింహ రెడ్డి, ఆలయ ఈఓ రవీంద్ర రాజు మరియు ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ద్వారకనాథ్ రెడ్డి గారిని



శాల్వా తో సత్కారించి అమ్మవారి పట్టువస్త్రాలు సమర్పించారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారు తల్లి గంగమ్మ తల్లి మన ప్రాంతంలో వెళశాడము ఈ ప్రాంత ప్రజల పూర్వ జన్మ సుకృతం అని అయన కోనియాడారు,రాష్ట్ర ప్రజలకు గంగమ్మ తల్లి ఆశీర్వాదం, చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.



## శ్రీ కామాక్షాంబ సమేత కైలాసనాథేశ్వర స్వామివారిని దర్శించుకున్న టీడీపీ నేత చమర్తి

నందలూరు, ఫిబ్రవరి 22, మనం న్యూస్: మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షాంబ సమేత కైలాసనాథేశ్వర స్వామివారి శివరాత్రి మహోత్సవాలలో భాగంగా బుధవారం ప్రముఖ విద్యావేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చమర్తి జగన్ మోహన్ రాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తో పాటు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ గ్రామ కమిటీ కోరిక మేరకు చమర్తి చమర్తి జగన్ మోహన్ రాజు దేవనర్తకి నాటకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన దేవనర్తకి నాటకం కార్యక్రమాన్ని సందర్శించగా ఆలయ పెద్దలు జగన్ రాజు ని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యల్లటూరు



శివ రామరాజు,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎద్దుల విజయ సాగర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సమ్మెట శివ ప్రసాద్, మండల సీనియర్ నాయకులు సుబ్బరాజు,సుధాకర్ రాజు,నంద కుమార్ నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, తెలుగు యువత పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండిశెట్టి సుదర్శన్,సూర్య నారాయణ రాజు,వినోద్ రెడ్డి,నాగేంద్ర తులసి,బుడెన్ సాహెబ్, రాజేష్ వర్మ,గురు నాయుడు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి తెలుగు విప్లవ వీరుడు ఉయ్యాలవాడ

**- ఉయ్యాలవాడకు ఘన నివాళి**



సంబేపల్లి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: సంబేపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రెడ్డయ్య రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారిని ఎదిరించిన తొలి తెలుగు విప్లవ వీరుడు ఉయ్యాలవాడ అని కొనియాడారు. తొలి స్వాతంత్ర ఉద్యమానికి 100 సంవత్సరాలు ముందే దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి వారికి ముచ్చెమటలు పట్టించాడన్నారు. ఈయన ను 1847 ఫిబ్రవరి 22వ తేదీన బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసింది అన్నారు. గొప్ప స్వాతంత్ర సమరయోధుడైన ఉయ్యాలవాడ వర్ధంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించమని సూచించింది అన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శంకరయ్య ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వీరోచిత స్వాతంత్ర పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామయ్య, విజయ సారధి రెడ్డి, జయరాం నాయక్,వెంకట్రామరాజు,సురేందర్ రాజు,నబీసాహెబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఏఎస్ఐ నాయక్**



నందలూరు, ఫిబ్రవరి 22, మనం న్యూస్: మండలంలోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఎస్ఐ నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక బస్టాండ్ కూడలిలో పై అధికారుల ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ నాయక్ మాట్లాడుతూవాహనదారులు సరైన ధ్రువ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ దర్బార్ భాష పాల్గొన్నారు.


## ముమ్మరంగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం



సిద్ధవటం, ఫిబ్రవరి 22, మనం న్యూస్: జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గం యువ నాయకుడు అతికారి దినేష్ ఆధ్వర్యంలో బుధవారం క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది జన సైనికులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై 200 మంది క్రియాశీలక సభ్యత్వ నమోదునమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నాయకుడు అతికారి దినేష్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించడం జరిగిందన్నారు పవన్ కళ్యాణ్ ఆశయాలకు సిద్ధాంతాలకు సేవా కార్యక్రమాలకు అనుగుణంగా ఆయన స్థాపించిన జనసేన పార్టీలో చేరడం జరిగిందని ఆయన తెలిపారు అలాగే ఆయన ఆశయాలకు అనుగుణంగా తమ వంతు బాధ్యతగా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు జనసేన పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకొని పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసి జరగబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన పిలుపునిచ్చారు మార్చి 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ సిద్ధాంతాలు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రతి ఇంటికి తీసుకెళ్తామని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు అతి కారి దినేష్ అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దోటం సర్పంచ్ ప్రతినిధిబి ఓబులయ్య,జనసేనమండల శాఖ అధ్యక్షులు కే రాజేష్, కళ్యాణ్,ఆవుల నాగేంద్ర,ఎంనాగరాజా, బీగాల సుబ్రమణ్యం పోలిశెట్టి శ్రీనివాసులు వి బాలు తదితర జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైవర్ అంజి తల్లి కొండా వీరనాగమ్మ భౌతికకాయానికి ఘననివాళి

**- నివాళులు అర్పించిన మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు**



రాయచోటి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: రాయచోటి నియోజకవర్గం నారాయణరెడ్డిపల్లె గ్రామం కొండవాండ్లపల్లెలో సుగవాసి కుటుంబం డ్రైవర్ అంజి తల్లి కొండా వీరనాగమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఘనంగా నూతన తరగతి గదులు ప్రారంభం



మైలవరం, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం నందు కళాశాల అదనపు తరగతుల గదులు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ళ రవి అధ్యక్షత వహించి తుది పలుకులు పలికారు. కళాశాల దినదిన ప్రవర్థమానంగా అభివృద్ధి చెంది అదనపు తరగతి గదులు అవసరత ఏర్పడిందని తెలియజేశారు, కళాశాల స్థలదాత మరియు నిర్మాణదాత అయిన లక్కిరెడ్డి హనీమిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా సానుకూల దృక్పథంతో స్పందించారు. పది అదనపు తరగతులు గదులను ఒక ఆడిటోరియం నిర్మాణానికి 2 కోట్లు ,25 లక్షలు వెచ్చించి అడిగిన సంవత్సరములోపు ఈ విధముగా సర్వ సౌఖ్యాలతో నోచుకోవడం జరిగిందని ఇది మనందరి అదృష్టంగా భావిస్తున్నాను, అని ప్రత్యేక కృతజ్ఞతలు ఈ సందర్భంగా లక్కిరెడ్డి హనిమిరెడ్డి కుమారుడు విక్రమ్, చిన్న కుమారుడు సిద్ధార్థ కు ప్రత్యేక కృతజ్ఞతలు కళాశాల కుటుంబం తరపున తెలియ చేశారు. లక్కిరెడ్డి పాపులమ్మ బ్లాక్, లక్కిరెడ్డి లక్ష్మీరెడ్డి బ్లాక్, లక్కిరెడ్డి నారాయణమ్మ బ్లాక్, విక్రమ్ సిద్ధార్థ రెడ్డి ఆడిటోరియం గా నామకరణం చేసారు, వీటిని లక్కిరెడ్డి హనిమిరెడ్డి కుమారులు చేతుల మీదగా ప్రారంభోత్సవం జరిగాయి, ముఖ్య అతిథులుగా మైలవరం ఏసిపి ఎం రమేష్ పాల్గొని బస్టాండ్ నూతన నిర్మాణాన్ని ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా ఏపీఎస్ ఎస్ డి సి చైర్మన్ కే అజయ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల విద్యతోపాటు నైపుణ్యంగా అభివృద్ధి మెరుగుపరుచుకోవాలని సూచించారు , సంస్థ జనరల్ మేనేజర్ బి గోపీనాథ్, ఈ డి కే, దినేష్ కుమార్ పాల్గొన్నారు. కళాశాల సంపూర్ణ అభివృద్ధి కి సహకారం అందిస్తున్న దాత లక్కిరెడ్డి హనిమిరెడ్డి మాట్లాడుతూ, మీకు ఏ అవసరాలు ఉన్న, ఏ సహాయం కావాలన్నా ఎప్పుడు సిద్ధమే , ఇంజనీరింగ్ కళాశాల మౌలిక వసతులతో సరితూగే విధముగా మన ప్రభుత్వ కళాశాలను వెలుగొందించాలని ఆశిస్తున్నాను అని అన్నారు. మీరు నాకంటే ఉన్నత స్థితిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, కళాశాలలో వివిధ రకాలైన కార్యక్రమాలు వ్యక్తులు ప్రదర్శిస్తూ పండుగ వాతావరణం ఎప్పుడు ఉండాలని కోరుకున్నారు. కళాశాల సి పి డి సి మెంబర్స్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు . కళాశాల కుటుంబం తరపున దాత లకిరెడ్డి హనిమిరెడ్డికి 'విద్యాధాన శిరోమణి' అనే బిరుదు ప్రధానం చేశారు. ప్రత్యేక సన్మానం పట్ల దాత పూర్తి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మైలవరం మరియు వెల్వడం చుట్టు ప్రక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తిరువూరు ప్రిన్సిపాల్ శీలంరావు , పామర్రు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి , అవనిగడ్డ ప్రిన్సిపాల్ ఉమారాణి, బంటుమిల్లి ప్రిన్సిపాల్ జగన్మోహన రావు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బోడపాటి సుధీర్ కుమార్ (న్యాయవాది)



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : కొండపల్లికి చెందిన న్యాయవాది, జిల్లా వైఎస్ఆర్ సిపి లోకల్ సెల్ సభ్యులు బోడపాటి సుధీర్ కుమార్ తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు బాధితుల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో వై ఎస్ ఆర్ లా నేస్తం నిధుల మంజూరు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తాను పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమ కొండపల్లి మున్సిపాలిటీ ప్రాంతంలో గల బైపాస్ రోడ్డు (సర్వే నెంబర్ 440), ముత్యాల చెరువు (సర్వే నంబర్ 325) ఖిల్లా రోడ్, నెహ్రూ నగర్ ప్రాంతాలలో గత 50 సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజల నివాస స్థలాల రిజిస్ట్రేషన్ సమస్యను బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రగిరి విష్ణువర్ధన్ రావు సహకారంతో ముఖ్యమంత్రి కి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సదరు బాధితుల నివాస స్థలాలను నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వలన రిజిస్ట్రేషన్కు అవకాశం లేక, బ్యాంకు రుణ సదుపాయం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వినతిపత్రం స్వీకరించిన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పక్కనే ఉన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్యను, జాయింట్ సెక్రటరీ భరత్ గుప్తాలను పిలిచి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారన్నారు. ముఖ్యమంత్రి సానుకూల స్పందన పట్ల ఆయా ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు.

## కమిషనర్‌ను కలిసిన సచివాలయ కన్వీనర్లు




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : సచివాలయాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కన్వీనర్లు విజ్ఞప్తి చేశారు. కొండపల్లి పురపాలక కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లును సచివాలయ కన్వీనర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని, కుర్చీలు ఏర్పాటు చేయాలని, పింఛన్ల పంపిణీ మెషిన్ల కొరత తీర్చాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. అధికారులు, కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం కమిషనర్ ను దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కన్వీనర్లు డొక్కమాల పవన్ కుమార్, మొగిలి నాగరాజు, కాలగడ్డ మనోహర్, చందు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు మెనూ చార్జీలు పెంచాలి



కుక్కునూరు, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : మధ్యాహ్నం భోజన కార్మికులకు మెనూ చార్జీలు పెంచి ప్రమాద భీమా అమలు చేయాలని ఏపీ మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ (సి.ఐ.టి.యు) ఏలూరు జిల్లా కార్యదర్శి మోడియం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల యూనియన్ సమావేశం గంగమ్మ అధ్యక్షతన సుందరయ్య భవనం ప్రజాసంఘాలు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ... పేద విద్యార్థులందరికీ పౌష్టికాహారం అందించాలని అహర్నిశలు కృషి చేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని అన్నారు. ఫిబ్రవరి 1 నుండి ప్రతి పాఠశాలలో రాగిమార్ట్ తప్పని సరిగా పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ దానికి సంబంధించి పిండి ప్రభుత్వం సరఫరా చేస్తోందా,మెనో చార్జెస్ పెంచుతుందా అన్ని విషయం ఏమి చెప్పలేదు. అలాగే కొత్త మెనూ చాలా కష్టంగా మారుతుంది. ఎౌ పేరుతో, అలాగే స్కూల్ మెర్జ్ పేరుతో చాలా మంది వర్కర్స్ నీ తొలగించింది. హై స్కూల్ లో 9,10 పిల్లలకు వంట చేస్తున్న కార్మికులకు కనీసం వేతనం కూడా లేకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటూ కొత్త కొత్త మెనూలు అమలు చేస్తుంది. భోజన సదుపాయం పిల్లలకు కల్పిస్తున్నప్పటికి దానికి సరిపడా వర్కస్ నీ కానీ, వంట పాత్రలు కానీ, గ్యాస్ సదుపాయం కానీ కల్పించడం లో ప్రభుత్వం విఫలం చెందింది. ఇప్పటికయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి స్కూల్ కి అన్ని సౌకార్యాలు కల్పించడంతో పాటు, ఉపాధిపోయినా కార్మికులకు ఉపాధి కల్పించాలని, వంట చేసే సమయంలో ప్రమాద బీమా అమలు చేయాలని, మార్కెట్ రేటుకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచి,ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, మరియు కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని, రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని,ప్రతి సంవత్సరం వర్కర్ ని మార్చకుండా ఒక్కరినే కొనసాగించాలనిమధ్యాహ్న భోజన కార్మికులు గా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు కుక్కునూరు మండల అధ్యక్షులు,కార్యదర్శి కుంజ నాగలక్ష్మి,యర్నం సాయికిరణ్ మధ్యాహ్నం భోజన కార్మికులు పుష్ప,చిట్టెమ్మ,గంగమ్మ,ఉమ,దుర్గమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## 25న కొవ్వూరు డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా



తాళ్లపూడి, 22 ఫిబ్రవరి (మనం న్యూస్) : వికాస కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక కొవ్వూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ శనివారం జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ జె.సునీత బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ లో డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ (ప్రొడక్షన్) ఉద్యోగానికి బి.ఎస్సి కెమిస్ట్రీ, బి.జెడ్.సి, ఎం.పి.సి సి.బి.జెడ్ గ్రూప్స్ 2017 నుండి 2022 2వ సంవత్సరంలో ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.19,477 జీతం + భోజనం, వసతి మరియు రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. నిట్ (ఐసీఐసీఐ ) బ్యాంక్ లో రిలేషన్ షిప్ మేనేజర్, సీనియర్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 25 సంలోపు అభ్యర్థులు అర్హులు. అంతేకాక డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు కుడా అర్హులు వీరికి సం. రానికి 2.4 నుండి 3.1 లక్షల వరకు ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 25వ తేదీ శనివారం కొవ్వూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వద్ద ఉదయం 10.00 గం.లకు సర్టిఫికెట్స్ జెరాక్స్ లతో హాజరు కావలెను. మరిన్ని వివరాలకు 8309010013, ####.####ఘుభౌఝ సంప్రదించవలెనని సునీత పేర్కొన్నారు.

# 26వ తేదీ లోపు ఈకేవైసీ చేయించుకోవాలి

**జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు**



ముమ్మిడివరం, ఫిబ్రవరి 22, మనం న్యూస్: జిల్లా లోని రైతులందరూ ఈ నెల 26 లోపుగా సమీపంలోని రైతు భరోసా కేంద్రాలలో ఈ కే వై సి పూర్తి చేయించు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కే నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం అయన పత్రికా ప్రకటన ద్వారా జిల్లా లోని వ్యవసాయం కు సంబందించిన విష్యాలు తెలియజేసారు. జిల్లాలో వ్యవసాయ మరియు ఉద్యానవన పంటలను రబీ 2022-23 పంటకాలం నందు 1,79,097 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేయటం జరిగింది. అందులో 1,75,500 ఎకరాల లో వరి పంట సాగు చేయటం జరిగింది. ఈ పంట నమోదుకు సంబంధించి ఇప్పటి వరకు 1,71,386 ఎకరాలు ఈ పంట నమోదు చేయడమైనది. 1,39,494 ఎకరాలకు సంబంధించిన రైతులు మాత్రమే ఈ కే వై సి చేయించుకోవడం జరిగింది .ఇంకా సుమారు 39,500 ఎకరాలకు సంబంధించిన రైతులు ఈ కే వై సి చేయించు కోవలసి ఉన్నది.ఈ కే వై సి చేయించు కోవలసిన రైతులు అందరూ రైతు భరోసా కేంద్రాల్లో (అర్ బి కే )గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకుల ను సంప్రదించి ఈ కే వై సి చేయించు కోవాలని తెలియ జేశారు. ఈ కే వై సి చేయించు కొనుటకు గడువు ఈ నెల 26 వ తేదీతొ ముగుస్తుంది. ఈ కే వై సి చేయించుకొన్న రైతులుకు మాత్రమే ధాన్యం కొనుగోలు, రైతు భరోసా, పంటల భీమా మరియు పెట్టుబడి రాయితీ పథకాలు వర్తింప చేయడం జరుగు తుంది. కావున పంటలు సాగు చేయుచున్న రైతులు అందరూ మీ గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి ఈ కే వై సి చేయించుకోవాలని జిల్లా ఇంచార్జ్ వ్యవసాయాధికారి కే .నాగేశ్వరరావు తెలియజేశారు

# భోగేశ్వర స్వామి మహాశివరాత్రి ఆదాయం 29 లక్షలు

కలిదిండి, ఫిబ్రవరి 22, మనం న్యూస్ ; కలిదిండి భోగేశ్వర లంకలో స్వయంభుగా కొలివైవున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలలో స్వామివారి రాబడి రూ.29,25,472/- వచ్చినట్లు ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఆలయ చైర్మన్ అడవి వెంకట గంగాధర్ శర్మ మరియు ధర్మకర్తల మండలి పరివేక్షణలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శింగనపల్లి శ్రీనివాసరావు నిర్వహణలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభోగంగా నిర్వహించారు. మహాశివరాత్రి మహోత్సవాల్లో శ్రీ స్వామివారికి వచ్చిన ఆదాయ వివరములు ఆలయ కార్యనిర్వహణఅధికారిశింగనపల్లి శ్రీనివాసరావు బుధవారం మధ్యాహ్నం హుండీలు లెక్కింపు తదుపరి ప్రకటన ద్వారా తెలియపరిచారు,

విఐపి దర్శనం ద్వారారూ 3,55,450/-

ప్రత్యేక దర్శనం ద్వారారూ 90000/-

విరాళములు ద్వారా

రూ 7,50,655/-

షాపు అద్దెలు వలన

రూ2,24,340 /-

కొబ్బరి చిప్పల లైసెన్స్ వలనరూ 35,000/-

అభిషేకం టికెట్ల వలన రూ990 /- వాహన

పార్కింగ్ వలన 1,55,000/-

లడ్డు ప్రసాదం విక్రయ వలన

రూ35000 /-

హుండీలు వలన

రూ12,79,0 37/-

మొత్తం వేరసి

రా29,25,472/- రూపాయలు ఆదాయంగా వచ్చినదని గతశివరాత్రికిరూ 25,40, 651/- రూపాయలు ఆదాయం కాగా గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రూ3,84, 821/- అధిక రాబడి వచ్చినదని ఈవో శ్రీనివాసరావు తెలియపరిచారు. మహాశివరాత్రి మహోత్సవాలలో భక్తులు సమర్పించిన కానుకలు మొక్కుబడులు దాఖల హుండీలు బుధవారం ఉదయం 9 గంటల నుండి ఏలూరు జిల్లా దేవాదాయ శాఖ అధికారి మరియు ఉత్సవాల ప్రత్యేక అధికారి సిహెచ్ రంగారావు పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్తల మండలి సమక్షంలో హుండీలు తెరిచి లెక్కించారు .ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు, చిట్టూరి బుజ్జి,కొల్లాటి కనకదుర్గ, పెరువమాళ్ళ అచ్చమ్మ,బోల్లా లక్ష్మీ కుమారి ఆలయ అర్చకులు ఐలూరి శ్రీకృష్ణ నరసింహ శర్మ,గ్రామ ప్రముఖులు పేటేటి వివేక్, చిట్టూరి నాగేశ్వరరావు చిట్టూరి శ్రీనివాసు, మావులూరి బాబురావు, మురళి గుడివాడ దేవాదాయ శాఖ తనిఖీదారు వి సుధాకర్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించటం, సహాయ సహకారాలు అందించిన భక్తజనులకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఈవో ఆలయ ధర్మకర్తల మండలి కృతజ్ఞతలు తెలియజేశారు.



## బెజవాడ ధాబాకు బిజినెస్ మింట్ అవార్డు



గాంధీనగర్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: నగరంలోని బెజవాడ ధాబా మల్టీ క్యూషన్ రెస్టారెంటుకు బిజినెస్ మింట్ – 2023 అవార్డు లభించిందని రెస్టారెంట్ అధినేత వైకుంఠవాసవరావు ముక్కు తెలిపారు. బెంజిసర్కిల్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా గల రెస్టారెంట్ నందు బుధవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భోజన ప్రియులకు ఆంధ్రా వంటకాలతో పాటు, సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్ వంటకాలను రుచి చూపించడంలో చక్కటి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నందుకు ఈ అవార్డు తమకు లభించిందని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన బెజవాడ ధాబా రెస్టారెంట్ ప్రస్తుతం నగరంలో నాలుగు ప్రాంతాలకు విస్తరించిందని తెలిపారు. 50 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. తమ వద్ద నార్త్ ఇండియన్, సౌత్ ఇండియన్ వంటకాలతో పాటు పెళ్లి భోజనం, బాహుబలి తారకి, మండీస్ ప్రత్యేకత అన్నారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ రెస్టారెంట్ గా తీర్చిదిగినట్లు తెలిపారు. గత ఏడాది కూడా తమ రెస్టారెంటుకు అవార్డు లభించిందని వైకుంఠవాసవరావు తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన జడ్పీ చైర్మన్ శ్రీనివాస్



పాలకొల్లు, ఫిబ్రవరి 22, మనం ప్రతినిధి: పశ్చిమగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు వైఎస్సార్సీపి పార్టీ అభ్యర్థిగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లాపరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ తన నామినేషన్ పత్రాలను బుధవారం ఏలూరు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి. అరుణ్ బాబుకు అందజేశారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో పౌర సరఫరా మరియు వినియోగ దారుల శాఖ మంత్రి వర్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు ,మాజీ మంత్రి వర్యులు,పార్టీ జిల్లా అధ్యక్షులు,ఆచంట శాసన సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు ,దెందులూరు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి ,గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ,తదితర పెద్దలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ముఖ ఆధారిత నమోదు, హాజరు వంద శాతం వుండాలి

- ముఖ ఆధారిత యాప్‌లో సంబంధిత శాఖల సిబ్బంది నమోదు హాజరు డిడిఓలు పర్యవేక్షించాలి : కలెక్టర్



తిరుపతిటౌన్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: ముఖ ఆధారిత హాజరు అమలులో భాగంగా ఎఫ్. ఆర్. ఎస్. యాప్ లో నమోదు కాకుండా ఇంకనూ మిగిలి ఉన్న ఉద్యోగులు అందరూ సత్వరమే ఎఫ్ఆర్ఎస్ యాప్ లో నమోదు చేసుకోవాలని దాని కొరకు సంబంధిత డి డి ఓ లు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణా రెడ్డి ఆదేశించారు. బుధవారం ఉదయం తాడేపల్లి నుండి కార్యదర్శి ముత్యాల రాజు వారు సి ఎఫ్ ఎం ఎస్ అధికారి సునీల్ రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ ఆధారిత హాజరుపై వర్చువల్ విధానంలో సమీక్షించగా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, జే సి డి కే బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు సంబంధిత జిల్లా అధికారులతో హాజరయ్యారు. విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ చాలా శాఖలు యాప్‌లో ఇప్పటికే నమోదు పూర్తి చేసారని, ఎక్కువ సిబ్బంది ఉన్న శాఖలు జిల్లా పంచాయితీ అధికారి, పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్, మునిసిపల్ శాఖ, అటవీ శాఖ, వెటర్నరీ యూనివర్సిటీ రెవెన్యూ తదితర శాఖలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయాలని సూచించారు. ముఖ ఆధారిత హాజరు యాప్ నందు నమోదు మరియు హాజరు 80 శాతం శాఖలలో పూర్తి అయిందని, దానిని వంద శాతం తప్పక అమలు చేయాలి అని డిడిఓలు దీనిని పర్యవేక్షించాలని అన్నారు. సిబ్బంది అందరూ ఉదయం సాయంత్రం ముఖ ఆధారిత హాజరు నమోదు చేయాలని తెలిపారు. క్యాంపులో వెళ్ళిన అధికారులు, ఆన్ డ్యూటీ లో ఇతర ప్రాంతంలో ఉన్న అధికారులు యాప్‌లో ఉన్న నియమాల మేరకు తప్పక హాజరు వేయాలని సూచించారు. ఏదైనా సాంకేతిక సమస్యలు, సందేహాలు ఉంటే ఎన్.ఐ.సి. వారిని సంప్రదించాలని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా అధికారులు డి ఆర్ డి ఎ పిడి జ్యోతి డి ఎల్ డి ఓ సుశీల దేవి, డి పి ఓ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ, పథక సంచాలకులు డ్వామా శ్రీనివాస ప్రసాద్, ఎస్ ఈ ఆర్ డబ్లు ఎస్ విజయ్ కుమార్, జిల్లా సహకార అధికారి ఉమాదేవి, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు పుట్టినరోజు వేడుకకు రండి





తిరుపతి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: తిరుపతి పుట్టినరోజు కార్యక్రమానికి రావాలని కోరుతూ తిరుపతి పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందర ఏర్పాటు చేసిన ఫ్లెక్సిని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, మానవ వికాస వేదిక కన్వీనర్లు సాకం నాగరాజు, శైల కుమార్ లతో కలిసి ఫ్లెక్సిలను ఆవిష్కరించిన అనంతరం వేడుకలకు సంబందించిన స్టిక్కర్లను ఆటోలకు స్వయంగ అతికించిన ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ 24వ తేది శుక్రవారం తిరుపతి నగరం పుట్టినరోజు పండుగ నిర్వహించడం జరుగుతున్నదని, శుక్రవారం ఉదయం 8 గంటలకు తిరుపతి శ్రీ గోవింధరాజస్వామి ఆలయం ప్రాంగణం నుండి ప్రారంభమయ్యే వేడుకలకు రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు. 1130 ఫిబ్రవరి 24వ తేది సౌమ్యనామ సంవత్సరం పాల్గుణ పౌర్ణమి, ఉతరా నక్షత్రం సోమవారం నాడు భగవద్ రామానుజుచార్యులు గోవింధరాజస్వామిని ప్రతిష్టించి, నాలుగు మాడాల వీధులను ఏర్పరిచి తిరుపతి నగరానికి పునాది వేయడం జరిగిందని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి వేంకటేశ్వర్లు, నరసింహాచారి, కో ఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దేవదానం, అశోక్ కుమార్ రెడ్డి, బాలిశెట్టి కిశోర్, లల్లీ వెంకటేశ్వర్లు, గీత, కవిత, శాంతారెడ్డి పాల్గొన్నారు.

## లా నేస్తం నిధులు విడుదల చేసినందుకు హర్షం చేసిన రాజారెడ్డి



తిరుపతి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం లోనికి వచ్చిన వెంటనే గత మూడు ఏళ్ల నుండి జూనియర్ న్యాయ వాదులకు లా నేస్తం పేరు తో ఇస్తున్న డబ్బులను ఈ రోజు వారి ఖాతాలో జమ చేయడాన్ని హర్సిస్తున్నట్లు న్యాయవాది, వై యస్ ఆర్ టి యు సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రాజారెడ్డి ఇక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం లా నేస్తం కింద 1,00,55,000కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి బటన్ నొక్కి జూనియర్ న్యాయవాదుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలల్లో భాగంగా జూనియర్ న్యాయవాదుల ను ఆదుకునేం దుకు ప్రభుత్వం లా నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టిందనీ, లా నేస్తం ద్వారా కొత్తగా న్యాయవాద వృత్తిలో కీ వచ్చిన జూనియర్ న్యాయవాదులు వృత్తిలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని నిలబడటానికి వీలుగా అర్హులైన ప్రతి జూనియర్ న్యాయవాదికి నెలకు ఐదు వేల రూపాయలు చొప్పున మూడేళ్ల పాటు ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నదని ఇప్పటి వరకు 4248మంది న్యాయవాదులకు మూడేళ్ల పాటు అందించిన సహా యం అందించడం జరిగిందని తెలిపారు. ఇదే సమయంలో న్యాయ వాదులను ఆదుకునేందుకు 100కోట్ల రూపాయలు కార్పస్ ఫండ్ సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## 12 ఎర్రచందనం దుంగలు, కారు, మోటారు సైకిల్ స్వాధీనం



తిరుపతిక్రైమ్,ఫిబ్రవరి 22, మనం న్యూస్: గూడూరు మండలం తీపనూరు-మేకనూరు అటవీ ప్రాంతం పరిధిలో 7గురు స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు వీరి నుంచి 12ఎర్రచందనం దుంగలు, ఎటియోస్ లివా కారు, మోటారు సైకిల్‌లను టాస్క్‌ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీదర్ అధ్వర్యంలో ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ మంగళవారం రాత్రి నుంచి గూడురు సెక్షన్ పరిధిలో తీపనూరు-మేకనూరు రోడ్డులోని అటవీ పరిసర ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. ఆ రోడ్డులో పడమర వైపు ఒక కారు, మోటారు సైకిలు నిలుపబడి ఉండటంతో, వారిని సమీపించారు. పోలీసులను చూసి వారు పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని వెంబడించి పట్టుకున్నారు. వీరి నుంచి 12ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు 7గురు ఉండగా, వారిని పుత్తూరు మండలం డి.సుబ్రమణ్యం (60), నగరికి చెందిన ఎస్.పళనివేలు (50), ఎంజీ శేఖర్ (42), గూడూరు మండలం నేలటూరుకు చెందిన గోర్తల కృష్ణయ్య, (42), దేవిపాలెంకు చెందిన సిద్దపురెడ్డి ప్రసాద్ (26), మందడి మనోహర్ (57), వరదయ్యపాలెంకు చెందిన సలవారి రవి (35)లుగా గుర్తించి అరెస్టు చేశారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. ఎస్ఐ మోహన్ నాయక్ కేసు విచారిస్తున్నారు. వినోద్ కుమార్ టీమ్ ను ఎస్పీ అభినందించారు.

## విమర్శలు లేకుండా నిర్భయంగా అభిప్రాయాలు తెలపండి

- శామ్యూల్ ఆనంద్ కుమార్ ఐఏఎస్ (రిటైర్డ్)




తిరుపతిటౌన్ , ఫిబ్రవరి 22, మనం న్యూస్: బోయ వాల్మీకి కులాలను షెడ్యూల్ తరగతుల జాబితాలో చేర్చడానికి అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసిందని శామ్యూల్ ఆనంద్ కుమార్ ఐఏఎస్ (రిటైర్డ్) అన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఏక సభ్య కమిషన్ సమావేశం శామ్యూల్ ఆనంద్ కుమార్ ఐఏఎస్ (రిటైర్డ్) వారి అధ్యక్షతన నిర్వహించగా తిరుపతి ఆర్ డి ఓ కనక నరసారెడ్డి , కుల సంఘాల నాయకులు, ప్రజలు, అధికారులు హాజరయ్యారు. శామ్యూల్ ఆనంద్ కుమార్ ఐఏఎస్ (రిటైర్డ్) మాట్లాడుతూ విమర్శలకు తావు లేకుండా తమ వాదనలను వినిపించాల్సి ఉంటుందని , వినతులను స్వీకరించడం జరుగుతుందని నేడు అధ్యయనం కోసం రావడం జరిగిందని ఇప్పటికే రాయలసీమ ఆరు జిల్లాలలో పర్యటించి నేడు తిరుపతిలో ఏడవ జిల్లాలో అభిప్రాయాలు సేకరించడానికి హాజరయ్యానని, నేటి సాయంత్రం కడప జిల్లాలో సమావేశం ఏర్పాటు చేశామని రాయలసీమ జిల్లాల పర్యటన ముగుస్తుందని అన్నారు.అనంతరం హాజరైన వివిధ కుల సంఘ నాయకుల నుండి అభిప్రాయాలను సావధానంగా వినిరికార్డు చేసుకుని వారి వద్ద నుండి వినతులను స్వీకరించారు. ఎస్టి సంఘ సభ్యులు, నాయకులు ఇతర కులాలను జాబితాలో చేరిస్తే మాకు అన్యాయం జరుగుతుందని ప్రస్తుతమున్న ఎస్టీ రిజర్వేషన్ల సంఖ్య శాతాన్ని పెంచాలని సూచించారు. బోయ వాల్మీకి సంఘ నాయకులు సభ్యులు వివరిస్తూ రాష్ట్రంలో 8 జిల్లాలలో ఎస్టీలుగా పరిగణింపబడుతున్నామని రాయలసీమ జిల్లాలో బీసీ ఏ. లుగా పరిగణిస్తున్నారని ఒకే రాష్ట్రంలో ఒకే కులానికి రెండు విధాలుగా అమలు చేయడం సరికాదని న్యాయం చేయాలని విన్నవించారు. ఈ సమావేశంలో ఎస్. సి. సాధికార సంస్థ అధికారి, గిరిజన సంక్షేమ అధికారి చెన్నయ్య, ఎస్. టి. జాబితాలో చేర్చాలని , గతంలో వున్న విధంగా పునరుద్ధరించాలనివాల్మీకి , బోయ సంఘ నాయకులు నాగరాజు, పాపయ్య, బాలయ్య, వెంకటరమణ, అమరనాథ్, విశ్వనాథం,, రమణ, కిషోర్ , కృష్ణప్ప ఎస్టి సంఘాల సభ్యులు, నాయకులు ఇప్పటికీ మేము అభివృద్ధికి నోచుకోలేదని మరికొన్ని కులాలను చేరిస్తే అన్యాయం జరుగుతుందని రిజర్వేషన్ల శాతం పెంచి ఆపై చేర్చాలని గుండాల నాయక్, కళావతి, మల్లేష్ నాయక్, అక్కులప్ప నాయక్, వెంకటరమణ తదితరులు తమ అభిప్రాయాలు ఏకసభ్య కమిషన్ ముందు వివరించి వినతులను అందించి శామ్యూల్ ఆనంద్ కుమార్ ఐఏఎస్ (రిటైర్డ్) వారిని సత్కరించారు.

## మొగిలి ఈశ్వర స్వామి ఆలయంలో తోపు ఉత్సాహం అభిషేకం



బంగారుపాలెం, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : మొగిలి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా గత వారం రోజులుగా జరుగుతున్న భాగముగా బుధవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపార ధర్మకర్త ఎంబి విజయ కుమార్. ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజు వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దండుపాని గురుకుల. రెడ్డప్ప గురుకుల. సోమేశ్వర గురుకుల. అష్టైశ్వర్య గురుకుల. ఆధర్ములో ఆలయం శుభ్రపరిచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తోపు ఉత్సాహం మొగలేశ్వర స్వామి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి మండలం లోని బంగారుపాళ్యం. కేజీ సత్రం. అరగొండ. ఇందిరమ్మ కాలనీ. తగ్గువారిపల్లి. బలిజిపల్లి. టేకు మంద. జిల్లాలోని చిత్తూరు. పలమనేరు. వీకోట. బైరెడ్డిపల్లి. శాంతిపురం. కుప్పం. మదనపల్లి. పుంగనూరు. అన్నమయ్య జిల్లాలో తిరుపతి. రాయచోటి. జిల్లాగానే జిల్లా తమిళనాడు. కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు మొగిలి ఆలయంలో బ్రహ్మోత్సవం సందర్భంగా భారీ తరలివచ్చి ఆ దేవదేవుడైన శ్రీ పార్వతీ పరమేశులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మొగిలి దేవస్థానం ఆలయంలో మొగులేశ్వర స్వామి బ్రహ్మరథం పై ఊరేగింపు కొనసాగించారు. బ్రహ్మరథము సందర్భంగా ఆలయానికి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకం చేయించారు. అంతకుముందు బ్రహ్మరథం సందర్భంగా దేవదేవుడైన పరమేశ్వరునికి భక్తులు కర్పూర హారతులు చేపట్టారు. అలాగే పరమశివుడు నాలుగు మూడ వీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ వంశపా ధర్మకర్త ఎంబి విజయ కుమార్. కార్యనిర్వహణాధికారి మునిరాజు. మాజీ జడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా. మాజీ సర్పంచి ఎంపీ కృష్ణమూర్తి. మొగిలి సర్పంచి శేఖర్ రెడ్డి పద్మజ. వారి ఆధ్వర్యంలో ఆలయ చుట్టుపక్కల బ్రహ్మరథం సందర్భంగా భక్తులకు ఏ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయానికి బ్రహ్మరథం సందర్భంగా ఆ దేవదేవుడైన శ్రీ పరమేశ్వరుడు ఊరేగింపు ముందు మేళ తాళాలు. దయండి మేళాలు కేరళకు చెందిన వారు స్వర్ణ రాగాలతో ఊది అపరమేశుడు కొనసాగారు. పాన సంచల పేలుస్తూ పార్వతీ పరమేశ్వరులు బ్రహ్మరథం పై ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకు ఉపయోగాలుగా మొగలిరేశ్వర స్వామి దేవస్థానం ఎస్ నర రాజు బెంగళూరుకు చెందిన కాలేజీ అధినేత ఉబయదారులుగా వ్యవహరించారు. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం బ్రహ్మరథంపై ఊరేగుతున్న సందర్భంగా పలమనేరు డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి. బంగారుపాలెం సీఐ నరసింహారెడ్డి. ఎస్సై మల్లికార్జున్ రెడ్డి. ఏఎస్ఐ మల్లప్ప. గజేంద్ర. పలువురు పోలీసులు ఆలయ చుట్టుపక్కల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే వాహనాల్లో వచ్చేవారు ప్రతి ఒక్కరు నెమ్మదిగా రావాలని తెలిపారు.

## తిరుపతిలో ఓలా ఎలక్ట్రిక్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం



తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తిరుపతి, కాకినాడలో తన డీ2సీ అడుగుజాడలను విస్తరించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులో ఉన్న ఓలా షో రూంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ తిరుపతిలోని ఎయిర్ బైపాస్ రోడ్, ఎస్ టి వి నగర్,కాకినాడ జవహర్ స్ట్రీట్ లో రెండు కొత్త ఓలా ఎక్స్పిరియన్స్ సెంటర్లను సంస్థ ప్రారంభించిందని, దేశంలోని అన్ని ప్రధాననగరాల్లో ఇటువంటి 200 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి అని అన్నారు.మార్చి 2023 నాటికి కంపెనీ తన ప్రస్తుత నెట్వర్క్ 500 అవుట్లెట్లకు విస్తరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుందిఅని అన్నారు. అన్ని సేవలను ఒకేచోట అందించాలన్న లక్ష్యంతో, ఓలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లలో ఈవీ ఔత్సాహికులు ఓలా అందు బాటులోకి తీసుకు వచ్చిన ఈవీ సాంకేతికత వివరాలు తెలుసుకునేందుకు, వాటి పనితీరును సొంతంగా తెలుసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది అని తెలియచేశారు. ఓలా వరుసగా ఐదు నెలల పాటు ఈవీ 2 వీలర్ల సేల్స్ చార్టులో అగ్రస్థానంలో ఉండడంతో పాటు దేశ వ్యాప్తంగా 2,00,000 కన్నా ఎక్కువ మంది వినియోగదారులను కలిగి ఉంది అని తెలిపారు. వినియోగ దారులు ఇప్పుడు ఎస్ 1, ఎస్ 1 ప్రో రెండింటికీ ఓలా కేర్ సబ్‌స్క్రైబ్‌పై 50శాతం వరకు తగ్గింపును పొందుతారు. విభిన్నశ్రేణి అవసరాలతో వినియోగదారులకు సేవలందిస్తూ, ఓలా ఇటీవల తన ఎస్ ఫోలియోను 6 మోడళ్లకు విస్తరించింది. ఇందులో 2 కిలోవాట్, 3 కిలోవాట్ మరియు 4 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్లు ఉండగా, ఓలా ఎస్ 1 ఎయిర్లో కొత్తవేరియంట్లు వరుసగా రూ. 84,999, రూ.99,999, రూ. 109,999 ధరలతో ఆకర్షణీయం గా ఉన్నాయి. అదనంగా, ఓలా ఎస్1 సరికొత్త వేరియంట్ 2 కిలోవాట్ బ్యాటరీని కలిగి ఉండగా, రూ. 99,999 ధరలో లభిస్తుంది. మార్చి 2023 నుంచి డెలివరీలు ను ప్రారంభమయ్యే షెడ్యూల్లో కొత్త వేరియంట్ కొనుగోలు విండో ఇప్పటికే ప్రారంభమైంది. ఓలా ఎస్ 1 ఎయిర్ కోసం రూ. 999 చెల్లించి బుక్ చేసుకునేందుకు రిజర్వేషన్లు ప్రారంభం కాగా, కొనుగోలు విండో, టెస్ట్ రైడ్లు, డెలివరీలు జూలై 2023 నుంచి ప్రారంభమవుతాయి.

## బీజేపీ (గాసిప్) బురద నన్ను బాధిస్తోంది

- ఆరోపణలకు సవాల్ గా కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధం
- వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం



తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కోట్ల డబ్బులు ఇచ్చి కొన్నారు అనడం తనపై గాసిప్ బురద చల్లే ప్రయత్నం బాధిస్తుంది , ఆరోపణలకు సవాల్ గా కాణిపాకం లో శుక్రవారం ప్రమాణానికి తాను సిద్ధమని వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపాకు కోట్ల డబ్బులిచ్చి ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీటును కొనుక్కున్నట్లు.. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానంగా ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు కాణిపాకం ఆలయంలో .. తనపై వచ్చిన ఆరోపణలను అబద్ధం అంటూ ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ... బిజెపి నేతలకు రష్ ఆసుపత్రి అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం వెల్లడించారు. తాను 15 సంవత్సరాలుగా టిడిపిలో ఉన్నానని.. తనను నమ్ముకుని ఉన్న బీసీలకు న్యాయం చేయలేనన్న తరుణంలో సీఎం జగన్ ఇచ్చిన అవకాశాన్ని బీసీలకు సేవ చేసే కోణంలో వినియోగించుకోవలసి వచ్చిందని స్పష్టం చేశారు.



## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో హోం మంత్రి

కాణిపాకం, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు తానేటి వనిత , స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన స్థానిక శాసనసభ్యులు ఎం.ఎస్ బాబు , మరియు ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి , ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ లీలజా, సూపరింటెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, బాబు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు కోడిపందెం రాయుళ్లు అరెస్ట్



కల్లూరు, ఫిబ్రవరి 22, మనం న్యూస్: పులిచెర్ల మండలం వెంకటదాసరపల్లి పంచాయతీ జూపల్లివారిపల్లి సమీపంలో కోడిపందెం అడుతున్న ఐదుగురు వ్యక్తులకు అరెస్టు చేసినట్లు కల్లూరు ఎస్సై రవిప్రకాష్ రెడ్డి తెలిపారు. పోలీసులకు ముందుగా అందిన సమాచారం మేరకు జూపల్లి వారిపల్లి సమీపంలో తనిఖీలు నిర్వహించారు. అక్కడ కోడిపందెం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2540 నగదు, రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రషీద్, కానిస్టేబుళ్లు మురళి, సురేష్ పాల్గొన్నారు.

## 25న మండల సాధారణ సర్వసభ్య సమావేశం



రామకుప్పం, ఫిబ్రవరి 22, మనం న్యూస్: రామకుప్పం మం డల సాదారణ సభ్య సమావేశం 25 వతేది శనివారం ఉదయం 10.30 గంటలకు మండల సమావేశం హాలు నందు జరుగుతుందని ఎం. పి.డి.ఓ రాధాకృష్ణ తెలిపారు ఈనెల 9 వతేది నుండి ఎమ్మెల్సీ ఎన్నికలు దృష్ట్యా నిబందనలు ప్రకారం క్రొత్తగా అభివృద్ధి పనులుగాని పథకాలు మంజూరు చేయడం ఎమ్మెల్సీ ఓటర్లను ప్రభావితం వంటి ప్రస్తావన లేకుండా సమావేశం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి ఎం.పిపి జడ్. పి. టి. సి చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎమ్మె ల్సీ ఎం.పి.టి.సిలు సర్పంచులు కోఆప్షన్ రెస్కో మార్కెటింగ్ సింగల్ విండో ఛైర్మెన్లు అందరూ మండల స్థాయి అధికార్లు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



బంగారుపాలెం, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : మండల కేంద్రంలోని యన్ పీ. చంగల్రాయ్ నాయుడు చిల్డ్రన్ పార్క్ నందు ఆయన కుమారుడు చిత్తూరు మాజీ ఎమ్మెల్యే వెంకటేష్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి వారు విచ్చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. అంతకముందు ఈ వైద్య శిబిరాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సివిల్ జడ్జ్ కరుణకుమార్ ప్రారంభించారు 197 మందికి కంటి పరీక్షలు చేయగా 25 మందికి కంటి ఆపరేషన్ చేయవలెనని గుర్తించారు డాక్టర్లు వారిని తిరుపతి కంటి వైద్య ఆసుపత్రికి తరలించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ లహరి డాక్టర్ రచన పి ఎస్ హాస్పిటల్ డాక్టర్ య న్ పీ. మిథిలేష్. బంగారుపాలెం మెడికల్ ఆఫీసర్ విజయ కుమారి. తాసిల్దార్ బెన్ రాజ్. మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ. య న్ పీ. సురేంద్ర నాయుడు. య న్ పీ. ధరణి నాయుడు. య న్ పీ. వెంకట్. య న్ పీ. శీను. కమల్ నాథ్ రెడ్డి. రవీంద్ర నాయుడు. జగదీశ్వర్ నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులని భారీ మెజారిటీతో గెలిపించండి

- తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పిలుపు




తిరుపతి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాకలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా, పురపాలక శాఖామాత్యులు ఆదిమూలం సురేష్ తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిలతో కలిసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిత్తూరు గాంధీ బొమ్మ సెంటర్ నుండి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు శాసనసభ్యులు, మునిసిపల్ ఛైర్మన్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబరు నెలాఖరు నాటికి మోరంపూడి ఎఫ్‌వోబీ పూర్తవుతుంది



రాజమండ్రి, ఫిబ్రవరి 22, మనం న్యూస్ : నగర వాసులు గత రెండు మూడు దశాబ్దాల కోరిక 'మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి' నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ సంవత్సరాంతానికి పనులు పూర్తయి ప్రారంభోత్సవం కూడా చేస్తామని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. బుధవారం ఉదయం మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. బ్రిడ్జి స్తంభాల నిర్మాణ పనులకు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో ఐరన్ వర్క్స్, శ్లాబ్ వరక్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ 1.3 కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జి 32 పిల్లర్స్ తో నిర్మితం కానుందని చెప్పారు.

నగరంలోని ప్రధాన జంక్షన్ల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతో మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రధానంగా విశాఖ - విజయవాడ వెళ్ళే జాతీయ రహదారి రాజమండ్రి మధ్యలో గల మోరంపూడి జంక్షన్ 'డెత్ జంక్షన్' గా తయారైందన్నారు. గత రెండు మూడు సంవత్సరాలలో కొన్ని వందల ప్రమాదాలు జరిగాయని, వందల మంది మృతిచెందారని, మరెంతోమంది అంగవైకల్యం తో బాధపడుతున్నారని అన్నారు. గత టీడీపీ హయాంలో ఇక్కడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి శాంక్షన్ అయిందని, అయితే బైపాస్ రోడ్డు పడుతున్నందున అవసరం లేదని అధికారులు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపడంతో రద్దయిందన్నారు. మరి అప్పట్లో ఉన్న టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీ ఏం చేశారని ఎంపీ భరత్ ప్రశ్నించారు. ఎన్నో ప్రమాదాలు, మరణాలకు వీరు బాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు.

**ప్రజల వద్దకు రావడానికి సిగ్గూ శరం ఉందా..**

ఏమి చేశారని టీడీపీ నేతలు ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతారని ఎంపీ భరత్ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఈ నాలుగు సంవత్సరాలలో గన్ మేన్లను పట్టుకు తిరగడం తప్పిస్తే నగర ప్రజలకు ఏ ఒక్క అభివృద్ధి పనైనా చేశారా అని ప్రశ్నించారు. మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి టీడీపీ హయాంలో రద్దయిందని తెలిసి కూడా ఒక్క నాయకుడు ఎందుకు మాట్లాడలేకపోయారని టీడీపీ నేతలను ఉద్దేశించి ఎంపీ భరత్ సూటిగా ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్న తరుణంలో తగుదనమ్మా అంటూ మళ్ళా రోడ్డెక్కి ప్రజల వద్దకు వెళ్ళడానికి సిద్ధపడుతున్నారు. అసలు వీళ్ళకి సిగ్గూ శరం ఏ మాత్రమైనా ఉందా అని ప్రశ్నించారు.

**ఆ వంతెనలూ మా హయాంలోనే ప్రారంభిస్తాం..**

రాజమండ్రి నగరంలో మోరంపూడి బ్రిడ్జి ఒక్కటే కాదు..లాలా చెరువు, బొమ్మూరు, వేమగిరి, దివాన్ చెరువు, గామన్ ఇండియా వద్ద కూడా ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను తన చేతుల మీదుగానే శంకుస్థాపన చేస్తానని ఎంపీ భరత్ స్పష్టం చేశారు. వీటికి సంబంధించి డీపీఆర్ దశ పూర్తయిందని, వచ్చే నెలలో పార్లమెంటు సమావేశాలకు వెళ్ళినప్పుడు తదుపరి చర్యలకు కృషి చేస్తానన్నారు. ఏదేమైనా ఒకటి ఒకటిన్నర సంవత్సరాలలో వాటికీ పనులు ప్రారంభిస్తానని చెప్పారు. దివాన్ చెరువు వద్ద ఎఫ్ఓబీ వద్దంటున్నారని, వ్యాపారాలు దెబ్బతింటాయని, కానీ ప్రజల ప్రాణాల కంటే ముఖ్యం ఏదీ కాదన్నారు. జీఎస్ఎల్ వద్ద విద్యార్థులు రోడ్డు దాటవలసి వస్తోందని, ఎఫ్ఓబీ శాంక్షన్ చేయించమని ఛైర్మన్ గన్ని భాస్కరరావు కోరితే నేనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి మంజూరు చేయించానని చెప్పారు. మోరంపూడి బ్రిడ్జి విషయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేసి నాకేమీ వద్దు..ఒక్క మోరంపూడి ఫ్లై ఓవర్ వంతెన శాంక్షన్ చేయించమని అడిగానని తెలిపారు. యువకులు రాజకీయాల్లోకి వస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నానని ఎంపీ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సృష్టి కంటెక్ ప్రైవేటు లిమిటెడ్ డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ సురేష్ గౌడ్ ప్రాజెక్ట్ కంట్రోలర్ చెన్నకేశవ, ఇంజినీర్స్ అన్వేష్, వికాస్, సేఫ్టీ పెర్సన్ బాలా, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, మజ్జి అప్పారావు, మార్తి లక్ష్మి, చిర్రా రాజు, బొప్పన సుబ్బారావు, దాసి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీల పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, మనం న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో మహిళల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు గాను ఈ నెల 27 28 మార్చి 1వ తేదీలలో జగ్గయ్యపేట కళాశాలలో రాష్ట్రస్థాయి మహిళ ఆహ్వాన కబడి పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులుసామినేని ఉదయభాను తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎస్ జి ఎస్ కళాశాల ఆవరణలో క్రీడా పోస్టర్లను ఆయన నేతలతో కలిసి ఆవిష్కరించారు. క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించి పలు సూచనలను చేశారు. తమ సోదరుడు సామినేని వెంకట మల్లికార్జున ప్రసాద్ మెమోరియల్ ఆధ్వర్యంలో జరుగు ఈ పోటీలను ఈనెల 27వ తేదీన రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ప్రారంభిస్తారని తెలిపారు. ప్రథమ బహుమతి లక్ష రూపాయలు మిగిలిన బహుమతులు వరుసగా 75వేలు 50వేలు పాతికవేలు అందజేస్తున్నట్టు తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ మహిళా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని తమ సోదరులు ఎస్ వి ఎం ప్రసాద్ మెమోరియల్ పేరుతో జగ్గయ్యపేట నియోజకవర్గం లో పలు క్రీడలను గత 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు సామినేని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ విజయవాడ కనకదుర్గ దేవాలయ కార్యవర్గ సభ్యులు నంబూరి రవి కౌన్సిల్ సభ్యులు నేతలు పాల్గొన్నారు.

## వెల్వడం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి పునఃప్రతిష్ట మహోత్సవం..







మైలవరం, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): మైలవరం మండలం వెల్వడం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారు, వినాయకుడు, ద్వారపాలకులు విమాన శిఖర మరియు ఉష్ట్రమ్ పునః ప్రతిష్ట మహోత్సవం కన్నులపండుగగా జరిగింది. ఈ మహోత్సవంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు.

## ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో కార్కినోస్ హెల్త్‌కేర్ భాగస్వామ్యం

గాంధీనగర్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: సాంకేతిక ఆధారిత అంకాలజీ ప్లాట్ఫామ్ కార్కినోస్ హెల్త్కేర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)తో భాగస్వామ్యం చేసుకుని మూడు రోజుల పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ను హైదరాబాద్లో ఫిబ్రవరి మూడు నుంచి 5 వరకూ నిర్వహించనుండగా, మొహాలీ క్యాంపస్లో ఫిబ్రవరి 3, 4 తేదీలలో నిర్వహించింది. ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో పాటుగా ఈ నగరాలలో నిరుపేద వర్గాలకు చెందిన వ్యక్తులకు ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలను జరిపే అవకాశం కల్పిస్తుంది.

ఈ కార్యక్రమం ద్వారా వ్యాధి పట్ల అవగాహన మెరుగుపరచడంతో పాటుగా ముందుగా పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకతనూ తెలుపుతుంది. కార్యక్రమం ద్వారా ఐఎస్బీ, మొహాలీ క్యాంపస్లలో 500 మందికి పైగా పరీక్షలు నిర్వహించారు. ఈ రెండు క్యాంపస్లలోనూ 400కు పైగా హెచ్పీవీ పరీక్షలు చేయడంతో పాటుగా మహిళల్లో అండాశయ, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలనూ చేశారు.

## బీ షెల్కాల్ స్ట్రాంగ్ ప్రచారం ప్రారంభించిన టోరెంట్ ఫార్మా

గాంధీనగర్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: భారతదేశంలో సుప్రసిద్ధ ఫార్మా బ్రాండ్లలో ఒకటైన టోరెంట్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఇటీవలనే తమ మొట్టమొదటి, 12 వారాల పాటు జరిగే సుదీర్ఘమైన ప్రచారాన్ని టీవీ, డిజిటల్ మీడియా కోసం విడుదల చేసింది. ఈ ప్రచారం, 'బీషెల్కాల్ స్ట్రాంగ్' ద్వారా ఈ ఫార్మా సంస్థ తమ బ్రాండ్ షెల్కాల్ 500 మార్కెట్ లీడర్గా వెలుగొందడం చెప్పడంతో పాటుగా డాక్టర్లు సూచించిన నెంబర్ వన్ కాల్షియం సప్లిమెంట్ - ఓవర్ ద కౌంటర్ (ఓటీసీ) కాల్షియం సప్లిమెంట్గా మారడాన్ని వెల్లడిస్తుంది. భారతదేశంలో 40 శాతం మందికి పైగా కాల్షియం లోపంతో బాధపడుతుంటే, 79 శాతం మంది విటమిన్ డీ లోపంతో బాధపడుతున్నారు. ఈ ప్రచారం ద్వారా ఒకరి జీవితంలో కాల్షియం ఆవశ్యకతను వెల్లడిస్తుంది.

# గృహ సారథులే పార్టీకి రథసారథులు

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, మనం న్యూస్: గృహ సారథులే పార్టీకి రథసారధు లని ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. బుధవారం పట్టణంలోని స్టీల్ ప్లాంట్ ఆడిటోరియంలో జగ్గయ్య పేట మండలంలోని అన్నవరం బోధవాడ రెడ్డి నాయక్ తండ త్రిపురవరం అగ్రహారం ముక్తేశ్వర పురం జయంతిపురం రావిరాల గ్రామాల్లోని సచివాలయ కన్వీనర్లు గృహసారథులతో జరిగిన ప్రత్యేక శిక్షణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నియమించిన గృహసారథులు పనితీరు పట్టి భవిష్యత్తులో వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ ప్రతికుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చిన మరో వ్యవస్థ గ్రామ సచివాలయ కన్వీనర్లు గృహ సారథులని అన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు అవినీతికి వివక్షకు పరాకాష్టగా నిలిచాయని బడుగు బలహీన వర్గాలను అగౌరవపరిచిన చంద్ర బాబు బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమం గురించి ఆలోచించకుండా తన బినామీలకు పెద్దపీట వేశారని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో 6000 ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుకార్చిన చంద్రబాబు పేదలకు చదువు భారం చేశారని






అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ లేకుండా పారదర్శకంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందిస్తున్నారని బ డుగు బలహీన వర్గాలకు జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. నాడు నేడు ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చించి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చిపేద పిల్లలకు చదువుకు భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ కే డీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా ధనలక్ష్మి



కాట్రేనికోన, ఫిబ్రవరి 22 మనం న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీ విలేజ్ అండ్ వార్డ్ సెక్రటేరియట్ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా కొప్పిశెట్టి వెంకట ధనలక్ష్మి నియమితుల య్యారు మహిళా పోలీసుల సమస్యల పరిష్కారం, సంక్షేమమే ధ్యేయంగా ఈ జిల్లా కమిటీ స్థాపించబడిందని ఆమె అన్నారు మహిళా పోలీసులు సమస్యలు ఉన్నతాధికారు లు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని చెప్పారు ఈ కమిటీ జనరల్ సెక్రటరీగా అమల దాసు దుర్గమ్మ ,ట్రెజరర్ గా విప్పర్తి శ్రీలత అడిషనల్ జనరల్ సెక్రటరీగా టీ . రాజేశ్వరి మంగళవారం గుంటూరులో జరిగిన సమావేశంలో ఎన్నిక కాబడినట్లు తెలిపారు

## పాఠశాల భవనం ప్లాస్టింగ్ పనులను ప్రారంభించిన సర్పంచ్



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్) : గూడెంకొత్తవీధి మండలంలోని లక్కవరపుపేట పంచాయతీ, ఎర్రచెరువుల గ్రామంలోని స్కూల్ బిల్డింగ్ ప్లాస్టింగ్ పనులను బుధవారం సర్పంచ్ వీరేంద్రప్రసాద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎం పి టి సి సత్యనారాయణ, వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): గిరిజనులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఏ/234 సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సచితానంద్ పాత్రో సూచించారు. జీకే వీధి మండలంలోని పెదవలస అవుట్ పోస్ట్ పరిధిలో గల కొత్తవలస, తూరు మామిడి, నేరెలా బంద, పెదవలస తదితర గ్రామాల్లో, సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు, ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ సచ్చితా నంద్ పాత్రో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న మావోయిస్టులకు దూరంగా ఉండాలన్నారు, అటువంటి వారు ఎవరైనా గ్రామాలకు వస్తే వారిని ఆదరించడం వంటివి చేస్తే చట్టరీత్యా నేర మన్నారు, అలాగే గంజాయి పంట మాని సాంప్ర దాయ పంటలపై దృష్టిపెట్టి అధిక లాభాలు అర్జించాలన్నారు, అమాయక గిరిజనులు మధ్యవర్తుల మాటలు నమ్మి





తక్కువ సమ యంలో ఎక్కువ డబ్బులు వస్తాయని గంజాయి విక్రయాలు, రవాణాలకు పాల్పడీ బంగారు భవిష్యత్తును జైలు పాలు చేసుకోవద్దని ఆయన హితావు పలికారు. గ్రామాల్లో నాటు సారా విక్రయాలు, దొంగతనాలు, జరిపితే వాటిని నిర్మూలించవలసిన బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. నాటు సారా సేవించడం వలన ఒళ్ళు గొల్ల చేసుకోవడమే కాకుండా అనవసరపు తగాదాలతో కుటుంబాలకు, భార్యా పిల్లలకు దూరంగా కావలసి వస్తుందన్నారు, అనంతరం గ్రామస్తులకు యువతకు వాలీబాల్ కిట్లు, విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు, ఎఫ్ఎం రేడియోలు, ఇతర సామాగ్రిలు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై బోల్తా పడిన ఆర్టీసీ బస్సు

**13 మందికి తీవ్ర గాయాలు**



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 22, మనం న్యూస్: జాతీయ రహదారిపై చిల్లకల్లు సమీపంలోని టోల్గేట్ వద్ద విజయవాడ నుంచి హైదరాబాద్ వెళుతున్న ఆర్టీసీ బస్సు బోల్తా పడిన ఘటనలో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. విజయవాడ నుంచి బయలుదేరిన గరుడ బస్సు టోల్గేట్ వద్దకు వచ్చేసరికి ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో 13 మంది తీవ్ర గాయాలు కాగా అందులో ముగ్గు రికి ప్రమాదకర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం విజయవాడ తరలించారు. ప్రమాద వార్త తెలిసి ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామి నేని ఉదయభాను వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కటారి హరి బాబును అప్రమత్తం చేశారు. బాధితులకు సత్వర వైద్య సహాయం అందించడమే కాక ప్రత్యేక అంబులెన్సను హుటాహుటిన పిలిపించి వారిని విజయవాడ తరలించారు. బస్సులలో హైదరాబాద్ ఇటు విజయవాడ వెళ్లవలసిన వారిని హైవేపై వెళ్లే ప్రత్యేక బస్సులను జగ్గయ్యపేట వైద్యశాల వద్దకు రప్పించి ఆయా బస్సుల్లో ప్రయాణికులను ఎక్కించి ప్రయాణికులను తరలించే ఏర్పాట్లను వైద్యశాల కమిటీ చైర్మన్ కటారి హరిబాబు పర్యవేక్షించారు. సిఐ అ డప నాగ మురళి ఆధ్వర్యంలో ఎస్సలు పోలీస్ సిబ్బంది హుటాహుటిన ప్రమాద ఘటన స్థలానికి చేరి క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు.

## వలస కార్మికుల ప్రయోజనాలు కాపాడాలి

### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

భీమవరం: ఫిబ్రవరి 22, మనం బ్యూరో: వలస కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు కార్మిక శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కార్మిక శాఖ పరిధిలోని అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, బీహార్ ల నుండి ఎక్కువమంది జిల్లాకు వచ్చి చేపల చెరువులు, ఆక్వా ఇండస్ట్రీస్ తదితర ప్రదేశాల్లో పనిచేస్తున్నారన్నారు. ఇటువంటి వారిపై దృష్టి సారించాలని తెలిపారు. కొంతమంది తక్కువ కాలం పని చేసి వెళ్లడం కూడా జరుగుతుందన్నారు. ఆ సమయంలో అనుకోని సంఘటన జరిగినప్పుడు వారికి ప్రయోజనాలు కల్పించడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వలస కార్మికులను తీసుకు వచ్చేందుకు ఎంతమంది యజమానులు రిజిస్టర్అయ్యారు, వారు పనివారిని ఎవరికి పంపుతున్నారు, వారికి కల్పిస్తున్న మౌలిక వసతులపై డేటాను క్రోడీకరించాలన్నారు. అలాగేబాలకార్మిక వ్యవసను రూపుమాపేందుకు తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎక్కువగా యానాది, మత్స్య వర్గాలకు చెందినవారు, వలస కార్మికుల పిల్లలు బాల కార్మికులుగా ఉండటం జరుగుతుందన్నారు. పోలీస్, రెవెన్యూ, స్త్రీ శిశు సంక్షేమం, విద్య, కార్మిక శాఖల ఆధ్వర్యంలో టీమ్ లను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. నైపుణ్యం గల భవన నిర్మాణ కార్మికులను గుర్తించి జగనన్న లేఅవుట్లలో పనికి వినియోగించాలన్నారు. ప్రతి మండలానికి సుమారు 25 మందిని గుర్తించి గృహ నిర్మాణ శాఖకు జాబితాను అందజేయాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.సూర్య తేజ, కార్మిక శాఖ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ కుమారి ఆలోచన, అసిస్టెంట్ కమిషనర్ ఎ.లక్ష్మి, గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి పిడి జి. పిచ్చయ్య, సహాయ కార్మిక అధికారులు, పాల్గొన్నారు.

## కొల్లేటి పెద్దింట్లమ్మ జాతర మహోత్సవాలు



భీమవరం, ఫిబ్రవరి 22, మనం బ్యూరో: కొల్లేటికోటలో వేంచేసియున్న పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ జాతరను ప్రారంభించారు. ఈవో కెవి గోపాలరావు ఆధ్వర్యంలో దేవస్థానం కమిటీ చైర్మన్ వనపర్తి లక్ష్మణ్ నేతృత్వంలో జాతర మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉభయగోదావరి జిల్లా లు., కృష్ణాజిల్లా, ఇతర రాష్ట్రాల నుంచి, ఎక్కడ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుం టున్నారు. మొ క్కులు తీర్చుకుంటున్నారు. తిరణాలకు భక్తులు పోటెత్తారు.

## నేడు పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పర్యటన



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): అల్లూరిసీతారామరాజు జీకే వీధి మండలం గృహసారదులమీటింగ్ కార్యక్రమం జరుగుతుందని వై సి పీ మండల నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం 8. గంటలకు జీకే వీధి వస్తున్నారనికావున మండలంలోని అందరు సర్పంచ్లు జడ్పీటీసి ఎంపీటీసీ,ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, వార్డు నెంబర్లు, చైర్మన్లు, నామినేట్ పదవులో ఉన్న వాళ్లు. వైస్సార్సీపీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## బ్రహ్మకుమారీస్ పద్ధతుల వలన మనశ్శాంతి లభిస్తుంది

### - ఎంపీ బివి సత్యవతి



అనకాపల్లి, ఫిబ్రవరి 22 (మనం న్యూస్): బ్రహ్మకుమారిస్ పద్ధతులు వలన మనశ్శాంతి లభిస్తుందని ఎంపీ బివి సత్యవతి పేర్కొన్నారు. అనకాపల్లి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం ఉప్పల చంద్రశేఖర రావు ఏసీ కళ్యాణ మండపం వద్దజరిగిన ఓం శాంతి ఓం వారి ఆత్మీయ పరివార రజతోత్సవము సందర్భంగా 40 వసంతాల వేడుక కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు సత్యవతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి మానవుడు ఒత్తిడికి లోనవుతున్నారని ఒత్తిడిని దరిచేయకుండా ఉండాలి అంటే ఇటువంటి బ్రహ్మ కుమారిస్ పద్ధతులను పాటిస్తూ మనశ్శాంతిని పొందాలని బ్రహ్మకుమారిస్ పద్ధతుల వలన మన జీవనశైలిలో ఎంతో మార్పు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజయోగి బికే రాజు బాయిజీ, రాజయోగిని బికే అన్నపూర్ణ, రాజయోగిని బికే వేణి, జంపా వారి వీధి బ్రహ్మకుమారిస్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వక కలయిక



అమలాపురం, ఫిబ్రవరి 22, మనం న్యూస్: నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్ కార్యవర్గం ని పరిచయం చేసుకొనుటకు ఏ హెచ్ ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంజా రాజేష్ , ఆధ్వర్యంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జైపాల్ (డి ఏ హెచ్ ఒ) మరియు అమలాపురం డివి జన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ కర్నిడి మూర్తి (డిడి) ని ఆర్ బి కే ఏడి లను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు మరియు అసోసి యేట్ ప్రెసిడెంట్ ప్రకాష్ రావు వైస్ ప్రెసిడెంట్ దుర్గారావు, తంబ య్య, రవితేజ, జనరల్ సెక్రటరీ కె శివ నాగేంద్ర ,జాయింట్ సెక్రెటరీ సన్యాసి రావు, మరియు ట్రెజరీ గొలకోటి గాంధీ ఈసీ నెంబర్స్ అమూల్య,స్వామి , మరియు రవీంద్ర ,రమణ ,మణికంఠ , రమేష్ , సాయి రామ్ , కృష్ణవేణి పాల్గొన్నారు.

# అడవికి నిప్పు..!

- మానవాళికి ముప్పు..!!
- బూడిదపాలైన పచ్చనిచెట్లు
- అటవీసంపద హాంఫట్
- గాఢనిద్రలో అడవిరాములు



ముదిగుబ్బ, ఫిబ్రవరి 22, మనం న్యూస్: పచ్చని చెట్లు...ప్రగతికి మెట్లు... మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పెంపొందిద్దాం... అటవీ సంరక్షణ..భవితరాలకు భవిష్యత్తు.. ఇవి వినడానికి, చదవడానికి బాగానే వున్నా.. ఆచరణలోనే అమలు కావడం లేదు. అటవీ సంరక్షణ కోసం ప్రతి ఏటా ప్రభుత్వం కొన్ని వందల కోట్ల మేర నిధులు విడుదల చేసినా క్షేత్ర స్థాయిలో ఆశించిన ఫలితాలు రావడం లేదు. స్థానికంగా ఉంటూ అటవీ సంపదను కాపాడాల్సిన అధికారులే ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. విధులకు డుమ్మా కొట్టి వారి వ్యాపకాల్లో మునిగి తేలుతున్నారన్న అపవాదులు మోస్తున్నారు. ఫలితంగా కోట్లాది రూపాయల అటవీ ఆస్తి బూడిద పాలవుతోంది..ఉభయ జిల్లాలోనే అతిపెద్ద అటవీ ప్రాంతమైన బుక్కపట్నం ఫారెస్ట్ రేంజ్ లో ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకున్నా అడవి రాములు అందు బాటులో లేకుండా పోతున్నారు. బుక్కపట్నం ఫారెస్ట్ రేంజ్, ముదిగుబ్బ సెక్షన్ పరిధిలో రోజూ ఏదో ఒక ప్రాంతంలో ఆకతాయిలు అడవికి నిప్పు పెట్టడం పరిపాటిగా మారింది. ఈ సెక్షన్ పరిధిలోని గూనిపల్లి, నల్లమాడ, పాముదుర్తి, తదితర బీట్ లు వస్తాయి. ముఖ్యం గా ఈ సెక్షన్ పరిధిలోని, పాముదుర్తి బీట్ లోని యలవలకొండ అటవీ ప్రాంతంలో ఆకతాయిల చర్యలకు గత వారం రోజుల కిందట సుమారు 180 హెక్టర్ ల మేర అడివి అడవి బూడిద పాలైంది. ఈ ఘటన మరువక ముందే మళ్లీ ఇదే బీట్ పరిధిలోని నల్లప్పశెట్టిపల్లి కొట్టాల, మల్లమ్మ కొట్టాల, మలకవేమల సమీపంలోని అడవి ప్రాంతంలో ఆగతాయిలు పెట్టిన నిప్పుతో మానవాళికి ముప్పు ఏర్పడింది. ఈ కారణంగా పచ్చని చెట్లు అగ్నికి ఆహుతవుతున్నాయి. అగ్నికీలల్లో పడి పచ్చని చెట్లు కాస్త దహించుకు పోతున్నాయి. నిత్యం అడవి సంపదను రక్షణగా ఉండాల్సిన ఫారెస్ట్ అధికారులు నిద్రపోతున్నారా..? అంటూ ఆయా పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి నెల జీతాలు తీసుకుని ఎక్కడో వారి వ్యాపకాల్లో వారు మునిగితేలుతున్నారు తప్ప అడవిని సంరక్షించిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత వారం రోజుల్లో మూడుసార్లు అడవికి నిప్పు పెట్టడంతో అటవీ సంపద బుగ్గిపాలైంది. అంతేకాకుండా చాలా మంది అక్రమార్కులు వంటచె రుకు కోసం పచ్చని చెట్లను నరికేస్తున్నారు.. అడవిని కాపలా కాయాల్సిన అధికారులు, సిబ్బంది కనీసం ఇటువైపు కనిపిస్తే చూడలేదని ప్రజలు వాపోతున్నారు. ఎంతో విలువైన అటవీ సంపద కాస్త బూడిద పాలవుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని స్థానికంగా ఉంటూ అడివి సంరక్షణ కోసం పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మార్పు ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుంది


- లోకేష్ అడుగులో మనం అడుగేద్దాం
- లోకేష్ పాదయాత్రకు భారీగా తరలిరండి
- బత్తలపల్లి పర్యటనలో పరిటాల శ్రీరామ్



ధర్మవరం. ఫిబ్రవరి 22, మనం న్యూస్ : ఎక్కడైనా ఎప్పుడైనా మార్పు ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని.. ఆ అడుగు ఇప్పుడు లోకేష్ వేశారని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. బుధవారం బత్తలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పరిటాల శ్రీరామ్ పర్యటించారు. మండలంలోని గరిశన పల్లి, దంపెట్ల, చెర్లోపల్లి, ఓబులాపురం, సంగాల పంచాయతీల్లో శ్రీరామ్ పర్యటించి స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. ప్రధానంగా నారా లోకేష్ పాదయాత్రపై పార్టీ శ్రేణులను సన్నద్ధం చేశారు. నారా లోకేష్ కుటుంబం చూడని పదవులు లేవన్నారు.వారు అన్నీ అనుభవించారన్నారు.కానీ ఇప్పుడు ప్రజల కోసం ఏకంగా 400 రోజులు 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నారన్నారు. వాస్తవంగా లోకేష్ కు పాదయాత్ర అవసరం లేకున్నా ప్రజల కోసమే ఆయన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి యాత్ర చేస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో ఆయనకు దేశం కార్యకర్తలు లోకేష్ కు మరింత స్థైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే నెలలో లోకేష్ పాదయాత్ర జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు.ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు యాత్రకు సన్నద్ధం కావాలని అయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, అభిమానులు ఈ పాద యాత్రలో పాల్గొనాలన్నారు. ప్రజా సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్తే, రాబోవు కాలంలో పార్టీ అధికారంలోకి వచ్చాక అవి తొందరగా పరిష్కారం అవుతాయాన్నారు. లోకేష్ కేసులకు, అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలకు భయపడకుండా ముందుకు సాగుతున్నారన్నారు.అదే ధైర్యంతో దేశం కార్యకర్తలు కూడా ముందుకు సాగాలన్నారు. ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటయని అన్నారు. ఇలాంటి ధర్మవరం ప్రాంతంలో మూడు, నాలుగు రోజుల పాటు జరిగే పాదయాత్రలో లోకేష్ కు అభిమానులు బ్రహ్మరథం పట్టాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత దేశం కార్యకర్తలకు ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంతగా బాధపడుతున్నారో అందరికీ తెలిసిందేనన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపు ద్వారా అధికార పార్టీ గర్వాన్ని దించవచ్చన్నారు. వై.సి.పి.కి చివరి రోజులు దగ్గర పడ్డాయన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీర్పు ద్వారా వై సి పి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామన్నారు. ప్రతి పట్టభద్రుడు ఎన్నికల్లో పాల్గొనేలా దేశం కార్యకర్తలు చూడాలన్నారు.చిత్రావతి ఇసుక ధర్మవరం లో దొరకదు.. బెంగళూరులో బాగా దొరుకుతుంది. బత్తలపల్లి మండలంలోని చిత్రావతి నదిలో కొందరు ఇష్టానుసారం ఇసుక తవ్వతున్నారని శ్రీరామ్ అన్నారు. దీని వలన భూగర్భజలాలు అడుగంటిపోయి పంటలు పండని పరిస్థితి ఏర్పడిందన్నారు. చిత్రావతి ఇసుకను బెంగళూరుకు అక్రమంగా తరలిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక ప్రజలు ఇళ్లు కట్టుకోవాలంటే ఇసుక దొరకదు కానీ.. బెంగళూరులో మన చిత్రావతి ఇసుక బాగా దొరుకుతోందన్నారు. దీనిపై స్థానికంగా ఉన్న రైతులు ప్రశ్నిస్తే..వై సి పి వారు బెదిరింపులు దౌర్జన్యాలకు దిగుతున్నారన్నారు. అందుకే ఈ సారి మండల టీడీపీ నాయకులంతా కలసి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తాను కూడా కార్యకర్తలతో కలసి వస్తానన్నారు.కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.ఇక్కడ ఇసుక తవ్వకాలను కచ్చితంగా ఆపే వరకు పోరాటం చేద్దామని శ్రీరామ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి,నాయకులు సురేంద్ర నాయుడు, గోను గుంట్ల అమర్నాథ్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి రవీంద్ర, పోతలయ్య, సుబ్బరాయుడు, జగ్గు, నాగభూషణ, రామ్మోహన్ రెడ్డి, నారాయణస్వామి,కేశవ, వెంకటరాముడు, శివయ్య, శేఖర్, అయ్యప్ప, దామోదర, చౌదరి, ఆంజనే యులు, లక్ష్మీనారాయణ, ఉమాపతి, సోమిరెడ్డి, సూరి, గనేవలి,ఉస్కేరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ శాంతిభద్రతలు బాగుంటే అక్కడ అభివృద్ధి సాధ్యం: డీఐజీ ఎం.రవిప్రకాష్

### జిల్లా సాయుధ దళాల పరేడ్‌ను తనిఖీ చేసిన డి.ఐ.జి.



అనంతపురం, ఫిబ్రవరి 22, మనం ప్రతినిధి: ఎక్కడ శాంతిభద్రతలు పక్కాగా ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యమని అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఎం.రవిప్రకాష్ అభిప్రాయపడ్డారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా సాయుధ దళాల పరేడ్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లితో కలసి డి ఐ జి తనిఖీ చేశారు. పరేడ్ తో పాటు పోలీసు జాగిలాల ప్రదర్శన, మాబ్ ఆపరేషన్ , వి.ఐ.పి లకు భద్రతలు కల్పించడంపై నిర్వహించిన డెమోలను అయన సమీక్షించారు. ముందుగా ఏ.ఆర్ సాయుధ బలగాల నుండీ డి.ఐ.జి, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి డి.ఐ.జి మాట్లాడుతూ పరేడ్ చక్కగా అభివృద్ధి చేశారని అభినందించారు.అందరికీ రివార్డు ప్రకటించారు. పోలీసులు ఎప్పుడూ విధుల్లో కచ్చితత్వంతో ఉండాలన్నారు. యూనిఫాంలో ఉన్నప్పుడు ప్రజలు మనల్ని గమనిస్తుంటారు. క్రమశిక్షణ, అంకితభావంతో పని చేస్తున్నారు. ఆందోళనలు, ధర్నాలు, బందోబస్తుల సందర్భంగా సమర్థవంతమైన విధులు నిర్వర్తించడం ముదావహం. ఇదే స్ఫూర్తిని మున్ముందు కొనసాగించాలి. రాబోవు ఎన్నికల దృష్ట్యా అందరూ సమిష్టిగా, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి. గతంలో మావోయిజం, ఫ్యాక్షనిజం జిల్లాలో ఉండేవి. నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపారు. ప్రస్తుతం జిల్లా ప్రశాంతంగా ఉందంటే గతంలో మన పోలీసులు చేసిన కృషి ఫలితమే. ప్రజలు సుఖంగా నిద్రించాలంటే మనం నిద్ర మేల్కోవాలి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ నుండీ శాంతి భద్రతల పరిరక్షణ, నేరస్తులపై చర్యలు, శిక్షలు వరకు మనం ఎంతో కష్టిస్తున్నాం. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి. రాద్ధాంతాలు, తప్పులు చేయడానికి వెళ్లొద్దు.విధులతో పాటు కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలి. పిల్లలను బాగా చదివించండి. చదువే కీలకం. విద్యయే ఆయుధం. గతంలో కంటే మెరుగ్గా పోలీసు పిల్లలను చదివిస్తుండటం అభినందనీయం. పిల్లలను ఉన్నత హోదాల్లోకి వెళ్లడమే మన ఉద్ధేశ్యం. డి.ఐ.జి, ఎస్పీ గార్లతో పాటు అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, హనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ ఐ హరికృష్ణ, ఎస్సు నభీరసూల్ , ఆర్ ఎస్. ఐలు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో ఉత్తర కర్ణాటకకు మొండి చెయ్యే

### నంద్యాల గంగిరెడ్డి ఆగ్రహం



బళ్ళారి, ఫిబ్రవరి 22, మనం ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉత్తర కర్ణాటక కు మొండి చెయ్యే చూపిందని, అఖిలభారత జనగణ ఒక్కోట జాతీయ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్, నంద్యాల గంగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పత్రిక భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 24 రాష్ట్ర బడ్జెట్లో ఉత్తర కర్ణాటక అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. ఇక ప్రధానంగా బళ్ళారి నగరంలో కానీ బళ్లారి జిల్లా వ్యాప్తంగా, ప్రజలకు అవసరమయ్యే కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి అన్నారు. కేవలం ఎన్నికల సమయాలలో మాత్రమే, ఓటర్లకు మాయమాటలతో గాలం వేసి, ఓట్లు రాబట్టుకుంటున్నట్టు, ఇలాంటి వారికి రాబోయే విధానసభ ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బళ్లారి నగరంలో ప్రధానంగా రోడ్లు డ్రైనేజీల వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని, పనులలో నాసిరికం చోటుచేసుకుందని, ప్రజా పాలకులు, అధికారులు చేతులు కలిపి, నాసిరకం పనులు కొనసాగిస్తున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పరిపాలన అవధిలో కాంగ్రెస్ గాని బిజెపి గాని చేసిన అభివృద్ధి పనులకు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎంతో విశ్వాసంతో ఓట్లు వేస్తే, వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాయని, ఇక ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితిని 60 ఏళ్లకుపెంచడంతో,డిగ్రీలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ ముగించిన యువత నిరుద్యోగులుగా రోడ్లపై తిరుగుతున్నట్టు, ఈ పాపం ప్రభుత్వాలదేనని అసమనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఓటర్లు ఈ ప్రధాన సమస్యలపై అవగాహనను దృష్టిలో ఉంచుకొని రాబోయే ఎన్నికల్లో సమర్థవంతులకే ఓటు వేయాలని ఈ సందర్భంగా గంగిరెడ్డి ఓటర్లను కోరారు.

**కోరితే పార్టీల తరపున పోటీ చేస్తా....**

ప్రతిసారి ఎన్నికల్లో ఇండిపెండెంట్గా పోటీ చేసే నేను ఈ ఎన్నికల్లో ఏదైనా పొలిటికల్ పార్టీ, నా డిమాండ్లను సమ్మతిస్తే వారి తరపున ఎన్నికల్లో పోటీ చేస్తానని నంద్యాల గంగారెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. కానీ నాకురాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, నిరుద్యోగ నిర్మూలన, అవినీతికి చరమగీతం పాడడం, ఎన్నికల్లో ప్రధాన ధ్యేయమని, తనకు ఏ పార్టీ అయినా ఈ సిద్ధాంతాలను సమ్మతిస్తే ఆ పార్టీ తరపున ఎన్నికల బరిలో దిగుతానని స్పష్టం చేశారు.

## సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం

### - వడ్డెర సంఘం నాయకులు రమణ



తిరుపతి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: యం.ఎల్.సి. స్థానాలలో బి.సి. లకు పెద్దపీట వేసిన వైసిపి కి జాతి మనుగడ ఉన్నంత వరకూ జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని వడ్డెర సంఘం రాయలసీమ అధ్యక్షులు విడగొట్టి రమణ తెలిపారు. ఈసందర్భంగా జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి వడ్డెర సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల వారికి అందని ద్రాక్ష రాజ్యాధికారాని డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి తనయుడు అయిన ఈ రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు భావితరాల ఆదర్శమూర్తి ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి బి.సి. బహుజన జాతుల వారికి అందని ద్రాక్ష అమృతం వలే ఈనాడు యం.ఎల్.సి. స్థానాలలో బి.సి.లకు పెద్దపీట వేశారు. బి.సి. సంఘాల తరపున కృతజ్ఞత తెలుపుతూ తిరుపతి శ్రీ బాలాజీ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడైన శ్రీ బాలాజి ఆధ్వర్యంలో గిరిపురం నందు మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రం. పటమునకు పాలాభిషేకము మరియు పులాభిషేకము చేయడము జరిగినది. ఈ కార్యక్రమములో రాయలసీమ అధ్యక్షులు విడగొట్టి రమణ మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో వడ్డెర జాతి బిడ్డలకు మన రాష్ట్రములో బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి వారికి రాజ్యాంగ అధికారం కల్పించిన సంఘం జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు దక్కిన వడ్డెర జాతి బిడ్డలైన చంద్రగిరి ఏసురత్నం కి యం.ఎల్.ఎ. కోటా కింద యం.ఎల్.సి. పదవిని అలాగే జయమంగళ వెంకటరమణా కి శాసన మండలి కోటా కింద యం.ఎల్.సి. పదవిని ఇచ్చారు. చట్ట సభలలో తొలి అడుగు పెట్టుతున్న వడ్డెర జాతి బిడ్డలు.వడ్డెర కులస్థులందరూ మా జాతి ఆణిముత్యం అయిన వడ్డెర ఓబన్న దివ్య ఆశీస్సులు మా వడ్డెర జాతి కులస్థులు కూడా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి మరియు ముఖ్యమంత్రి కి నా ఊపిరి ఉన్నంతవరకూ మా జాతి మనుగడ ఉన్నంత వరకూ జగన్మోహన్ రెడ్డి కి ఆజన్మాంతం కృతజ్ఞతతో రుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ కమిటీ నాయకులు మరియు కార్యకర్తలు గౌరవ అధ్యక్షులు ఉపాధ్యక్షులుమల్లకుప్పం శేఖర్ , సుబ్బరాయుడు,మదన్మోహన్, షణ్ముగం,ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసులు, ట్రెజరీ బండి సుబ్రమణ్యం,జాయింట్ సెక్రటరీరాజేష్, వెంకటసుబ్బయ్య తదితులు పాల్గొన్నారు.

## పన్ను బకాయిలు సకాలంలో వసూలు చేయండి


### - కమిషనర్ అనుపమ అంజలి



తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 22, మనం న్యూస్: నగరపాలక సంస్థ పరిధిలో వసూలు చేయవలసిన ఇంటి పన్నులు, నీటి చార్జీలు, భూగర్భ మురుగునీటి చార్జీలు, అన్ని రకాల పన్నులను సకాలంలో వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి రెవెన్యూ అధికారులను, రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. పన్నుల వసూళ్ల పై బుదవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో, సిబ్బందితో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పన్నుల బకాయిలు ఎక్కువగా ఉంటున్నాయని ఆ బకాయిలు సకాలంలో వసూలు చేయాలన్నారు. అలాగే నీటి పన్ను బకాయిలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. రెవిన్యూ సిబ్బందితో పాటు ఇంజినీరింగ్ అధికారులు, అమెనిటీ సెక్రెటరీ లు సమన్వయ పరుచుకుని బకాయిలు వసూలు చేయాలని ఇంజినీరింగ్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అధిక మొత్తంలో నీటి చార్జీలు బకాయిలు ఉన్నవారి కనెక్షన్లు తొలగించాల్సిందిగా సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ ను ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సచివాలయాల పరిధిలో అడ్మిన్ సెక్రటరీ, ఆమెనిటీ సెక్రెటరీ, వెల్ఫేర్ సెక్రెటరీ, మహిళా సంరక్షణ కార్యదర్శులు వాలంటీర్లతో కలిసి పన్నులు వసూలు కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. పన్నుల వసూళ్ళలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కూడా ఎప్పటికప్పుడు మెరుగైన రీతిలో అందించడం జరుగుతున్నదని ప్రజలు కూడా సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు..ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవిన్యూ అధికారులు లోకేష్ వర్మ, సేతుమాధవ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, ప్రకాష్, సూరిబాబు, మధుసూదన్ రెడ్డి, నవీన్ కుమార్, శంకరయ్య, జ్యోతి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రెవిన్యూ సూపరింటెండెంట్ నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

### -ఏడీజీపీ అలోక్ కుమార్



బళ్లారి, ఫిబ్రవరి 22, మనం న్యూస్: సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దుష్టశక్తులను నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తామని, అడిషనల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, అలోక్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి స్థానిక ఎస్పీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన, ప్రజా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు కోసం పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తోందని, అందుకు ప్రజల సహకారం అత్యవసరమన్నారు. త్వరలో ఎన్నికలు రాష్ట్రంలో జరుగుతున్న నేపథ్యంలో, ఎలాంటి అల్లర్లు ఎక్కడ జరిగినా నిర్దాక్షిణంగా అంచివేయాలని స్థాయి పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు వివరించారు. సంఘవిద్రోహక శక్తులపై పోలీస్ శాఖ నిగా ఉంటుందని, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో, సంఘ విద్రోకశక్తులు విఘాతాలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకోండి అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజాసభలో బళ్లారి ప్రాంతానికి సం బంధించిన ప్రజా సమస్యలపై పలువురు ఏ డి జి పి దృష్టికి తీసుకువ చ్చారు కార్యక్రమంలో ఐజి లోకేష్ కుమార్, జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు, అడిషనల్ఎస్పీ నటరాజ్,లతోపాటు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆండర్సన్ ప్రపంచ రికార్డు!

## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ 1 బౌలర్‌గా అవతరణ

లండన్: ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 బౌలర్‌గా అవతరించాడు. న్యూజిలాండ్‌లో మౌంట్ మాంగనీయ్‌లో జరిగిన తొలి టెస్టులో ఏడు వికెట్లతో సత్తా చాటి.. అగ్రస్థానానికి ఎగబాకాడు. దాదాపు ఐదున్నరేళ్ల తర్వాత టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో మొదటి ర్యాంకుకు చేరుకున్నాడు. ఆండర్సన్ ఈ ఫీట్ నమోదు చేయడం ఇది ఆరోసారి.ఆస్ట్రేలియా కెప్టెన్, ఫాస్ట్ బౌలర్ ప్యాట్ కమిన్స్, టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను వెనక్కి నెట్టి మొదటి స్థానం ఆక్రమించాడు. ఈ క్రమంలో ఆండర్సన్ 87 ఏళ్ల నాటి రికార్డు బద్దలుకొట్టాడు.



**87 ఏళ్ల రికార్డు బద్దలు**

అత్యధిక వయసులో టెస్టు నంబర్ 1 బౌలర్‌గా అవతరించిన క్రికెటర్‌గా నిలిచాడు. 40 ఏళ్ల 207 రోజుల వయసులో ఈ ఫీట్ నమోదు చేశాడు. గతంలో ఈ రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజం క్లారీ గ్రిమెట్ పేరిట ఉండేది. 1936లో 44 ఏళ్ల 2 నెలల వయసులో ఆయన ఈ ఘనత సాధించాడు. ఇక ప్రస్తుతం యువ ఆటగాళ్ల నుంచి తీవ్ర పోటీ నెలకొన్న తరుణంలో 40 ఏళ్ల దాకా జట్టులో కొనసాగడం కాస్త కష్టమే. కాబట్టి ఇప్పటికైతే ఆండర్సన్ రికార్డుకు ఎసరు పెట్టేవాళ్లు లేరని చెప్పవచ్చు.

**అశ్విన్‌తో పొంచి ఉన్న ప్రమాదం**

ఇక కివీస్‌తో సిరీస్‌లో సత్తా చాటిన ఆండర్సన్ ఇప్పటికే పలు రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు అగ్రస్థానానికి ఎగబాకి మరో ఘనత తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే, టీమిండియా స్పిన్నర్ అశ్విన్‌తో ఆండర్సన్ మొదటి ర్యాంకుకు ప్రమాదం పొంచి ఉంది. ఇంగ్లండ్‌కు కివీస్‌తో ప్రస్తుతం మిగిలి ఉన్నది ఒకే ఒక టెస్టు. దీంతో ఆండర్సన్ న్యూజిలాండ్‌తో మిగిలిన మ్యాచ్‌లో ఎలా రాణిస్తాడో వేచిచూడాల్సి ఉంది. అదే సమయంలో బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఇప్పటికే ఆస్ట్రేలియాతో తొలి రెండు టెస్టుల్లో 14 వికెట్లు పడగొట్టాడు అశ్విన్.

**అశూకు నల్లేరు మీద నడకే**

ఆసీస్‌తో ఇంకా రెండు టెస్టులు మిగిలి ఉన్నాయి. స్వదేశంలో అదీ తనకు అచ్చొచ్చిన పిచ్‌లపై ఈ స్పిన్ బౌలర్ చెలరేగడం ఖాయం. కాబట్టి స్వల్పకాలంలోనే అశ్విన్,.. కేవలం తనకంటే రెండు పాయింట్లు మాత్రమే ఎక్కువగా కలిగి ఉన్న ఆండర్సన్‌ను వెనక్కినెట్టడం సులువే.ఆసీస్ కెప్టెన్ కమిన్స్‌తో పోటీ ఉందని భావించినా.. అతడు అత్యవసరంగా స్వదేశానికి తిరిగి వెళ్లడం.. మళ్లీ వస్తాడో లేదో తెలియకపోవడం ర్యాంకింగ్‌పై ప్రభావం చూపుతుంది. కాబట్టి అశ్విన్‌కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అగ్రస్థానానికి చేరుకోవడం 36 ఏళ్ల అశూకు నల్లేరు మీద నడకే!

తాజా ర్యాంకింగ్స్ టాప్-5లో ఉన్నది వీళ్లే

1. జేమ్స్ ఆండర్సన్- ఇంగ్లండ్- 866 పాయింట్లు
2. రవిచంద్రన్ అశ్విన్- ఇండియా- 864 పాయింట్లు
3. ప్యాట్ కమిన్స్- ఆస్ట్రేలియా- 858 పాయింట్లు
4. ఓలీ రాబిన్సన్- ఇంగ్లండ్- 820 పాయింట్లు

## స్పిన్‌ను ఎదుర్కోవడం ఓ ఆర్ట్..

### ఆసీస్ బ్యాటింగ్‌లో అదే లోపించింది: వెంగ్‌సర్కార్



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో వరుసగా రెండు టెస్టుల్లోనూ టీమ్‌ఇండియా చేతిలో ఆసీస్ ఓటమిపాలైంది. దీంతో నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్టులో మరీ దారుణంగా ఆస్ట్రేలియా ఓడిపోవడంపై భారత మాజీ కెప్టెన్ దిలీప్ వెంగ్‌సర్కార్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమ్‌ఇండియాతో పోలిస్తే ఆసీస్ బ్యాటర్ల నైపుణ్యం సరిపోలేదని పేర్కొన్నాడు. స్పిన్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లపై బ్యాటింగ్ చేయడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపాడు. స్వీప్ షాట్లను కొట్టి పరుగులు రాబడదామని ప్రయత్నించి విఫలమయ్యారని.. అందుకే స్పిన్‌ను ఆడేంత నైపుణ్యం వారి వద్ద లేదని వ్యాఖ్యానించాడు. ''స్పిన్ బౌలింగ్‌లో బ్యాటింగ్ చేయడం ఓ ఆర్ట్. దురదృష్టవశాత్తూ ఆసీస్ బ్యాటర్లలో అదే లోపించింది. నాణ్యమైన స్పిన్‌ను ఎదుర్కోవడానికి సరైన విధానం అవలంబించలేదు. స్వీప్ చేయాలనే మీ ప్లానింగ్ బాగానే ఉన్నప్పటికీ.. కొద్దిపాటి పొరపాటు జరిగినా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఆఫ్ స్పిన్ బౌలింగ్లో హుక్ షాట్ కొట్టడం ఎంత కష్టమో.. స్పిన్‌ల్లో ప్రతిసారి స్వీప్ చేయాలని అనుకోవడం కూడా ఇబ్బందే. ఫుట్వర్క్ చాలా దారుణంగా ఉంది. ఉత్తమ స్థాయి ఆటతీరు కనిపించలేదు. క్రీజ్లో నుంచి ముందుకొచ్చి.. ఆడిన బ్యాటర్ను చూడలేక పోయా. రివర్స్ స్వీప్ ద్వారా పరుగులు రాబట్టవచ్చని కొన్నిసార్లు అనుకోవచ్చు. బంతి మిస్ అయితే ఎల్బీగా వెనుదిరగక తప్పదు. డీఆర్ఎస్లు కూడా రక్షించలేవు. అందుకే, బాల్ టైమింగ్ను అర్థం చేసుకొని ఆడాలి'' అని వెంగ్స ర్కార్ తెలిపాడు. భారత్ - ఆసీస్ జట్ల మధ్య మార్చి 1 నుంచి మూడో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.

## భారత్‌లో వరల్డ్ కప్ ట్రోఫీ గెలవడమే లక్ష్యం

### పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజం



ఇస్లామాబాద్: వన్డే వరల్డ్ కప్-2023 ట్రోఫీ గెలవడమే తన ప్రధాన లక్ష్యమని పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజం అన్నాడు. కెరీర్‌లో తాను సాధించాల్సింది ఇంకెంతో ఉం దని.. అయితే, అన్నిటికంటే భారత్‌లో జరుగనున్న మెగా టోర్నీలో జట్టును విజేతగా నిలపడమే ముఖ్యమని పేర్కొన్నాడు. గతేడాది అద్భుత ప్రదర్శనతో ఐసీసీ మెన్స్ వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా బాబర్ నిలిచిన సంగతి తెలిసిందే.

**పెషావర్ కెప్టెన్‌గా..**

అదే విధంగా.. సర్ గ్యారీఫీల్ సోబర్స్ ట్రోఫీ కూడా గెలుచుకున్నాడు. ప్రస్తుతం అతడు స్వదేశంలో జరుగుతున్న పాకిస్తాన్ ప్రీమియర్ లీగ్‌తో బిజీగా ఉన్నాడు. పెషావర్ జల్మీ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. ఇక తాజా ఎడిషన్‌లో ఇప్పటి వరకు మూడింట రెండు మ్యాచ్‌లు గెలిచిన బాబర్ బృందం.. పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో క్రికెట్ పాకిస్తాన్‌తో మాట్లాడిన బాబర్ ఆజం తన తదుపరి లక్ష్యాల గురించి చెప్పుకొచ్చాడు. **భారత్‌లో జరిగే ఐసీసీ టోర్నీ నెగ్గాలి**

''నేను కెరీర్‌లో సాధించాల్సింది చాలా ఉంది. అయితే, ఇప్పుడు నా ప్రధాన లక్ష్యం పీఎస్ఎల్లో తొలి సెంచరీ నమోదు చేయడం. అది కూడా ఈ ఏడాదే జరగాలి. అంతేకాకుండా ఇండియాలో జరుగనున్న ఐసీసీ వన్డే వరల్డ్ కప్-2023 టైటిల్ గెలవాలి. ప్రపంచకప్ ట్రోఫీ గెలిచిన జట్టుగా నా దేశానికి పేరు తీసుకురావాలి'' అని బాబర్ ఆజం పేర్కొన్నాడు. కాగా ఆసియా వన్డే కప్-2023 నిర్వహణకు సంబంధించి బీసీసీఐ- పీసీబీ మధ్య విభేదాలు తారస్థాయికి చేరిన విషయం తెలిసిందే.

**అంతసీన్ లేదంటున్న టీమిండియా ఫ్యాన్స్**

ఈ నేపథ్యంలో పాక్ నుంచి వేదికను తరలించే అంశంపై ఆసియా క్రికెట్ కౌన్సిల్ చర్చలు జరుపుతోంది. కాగా తమ దేశంలో ఆసియా కప్ ఆడేందుకు టీమిండియా రాకపోతే.. తాము కూడా భారత్‌లో వరల్డ్ కప్ ఆడమంటూ గతంలో పీసీబీ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాబర్ ఈ మేరకు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇక బాబర్ వ్యాఖ్యలపై టీమిండియా ఫ్యాన్స్ తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ''భారత్‌లో టీమిండియా ఫేవరెట్. మా వాళ్లను దాటుకుని మీరు ట్రోఫీ సాధిస్తారా? అంత సీన్ లేదు. ఈసారి కప్ భారత్‌దే. నువ్వు ఇంకో మాట చెప్పు'' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## ధోనీ ఐపీఎల్ కెరీర్ చివరి దశకు చేరుకున్నట్లే : మ్యాథ్యూ హేడెన్



న్యూఢిల్లీ: మార్చి 31వ తేదీ నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. దాదాపు మూడేళ్ల తర్వాత హోమ్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లను చూసే అవకాశం అభిమానులకు లభించనుంది. సొంత మైదానాల్లో ఏడు, ప్రత్యర్థికి చెందిన స్టేడియాల్లో మరో ఏడు మ్యాచ్‌లను ప్రతి జట్టూ ఆడాల్సి ఉంటుంది. గతేడాది ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ - చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్‌తో మెగా టోర్నీ మొదలు కానుంది. ఎంఎస్ ధోనీ మళ్లీ చెపాక్ స్టేడియంలో అడుగు పెట్టడంపై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ధోనీకిదే చివరి సీజన్‌గా భావిస్తున్న తరుణంలో సొంత మైదానంలో ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో ధోనీ చెపాక్‌లో ఆడబోతుండటంపై ఆసీస్ మాజీ ఓపెనర్ మ్యాథ్యూ హేడెన్ ఆనందం వ్యక్తం చేశాడు. గతంలో హేడెన్ సీఎస్‌కే తరపున తొలి మూడు సీజన్లు ఆడాడు.''మరోసారి చెపాక్ వేదికగా ఆడనుండటం అద్భుతంగా ఉండబోతోంది. గత సీజన్ చివరిలోనే తాను మళ్లీ తిరిగి వస్తానని ధోనీ చెప్పాడు. ఇప్పటి వరకు అధినాయకుడి చుట్టూ యెల్లో ఆర్మీ తిరుగుతూ ఉంది. చాలాఏళ్ల నుంచి చెన్నైను నడిపిస్తున్నాడు. కచ్చితంగా ధోనీ ఐపీఎల్ కెరీర్ ముగింపు దశకు వచ్చిందని భావిస్తున్నా. అందుకే, కొన్ని మ్యాచ్‌లు అభిమానులతో పాటు చెన్నైకి కీలకంగా మారుతాయి. ఈ సీజన్‌లో ధోనీ ఆటే సీఎస్కేకు కీలకం అవుతుంది'' అని మ్యాథ్యూ హేడెన్ తెలిపాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో 18 డబుల్ హెడర్స్ (ఒకే రోజు రెండు మ్యాచ్‌లు) ఉన్నాయి. మ్యాచ్‌లు మధ్యాహ్నం 3.30 గంటలకు, రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతాయి.

## ఉచితంగానే ఐపీఎల్ ప్రసారాలు..

### 4కే రెజల్యూషన్‌తో సిద్ధం

న్యూఢిల్లీ: భారత్‌లో ఐపీఎల్‌కు ఉన్న క్రేజే వేరు. క్రికెట్ అభిమానులు ప్రత్యేకంగా దీనికోసమే ఓటీటీ సబ్‌స్క్రిప్షన్ తీసుకుంటుంటారు. కానీ ఈసారి ఆ అవసరం ఉండకపోవచ్చు. ఐపీఎల్ డిజిటల్ ప్రసార హక్కులను పొందిన ముకేశ్ అంబానీ నేతృత్వంలోని వయాకామ్ 18 మీడియా లిమిటెడ్ ఉచితంగానే ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేయనుందని సమాచారం. ఈ విషయాన్ని కంపెనీలోని ఇద్దరు ఉన్నతోద్యోగులు ధ్రువీకరించినట్లు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. అలాగే వయాకామ్ ప్రతినిధులు దీన్ని ధ్రువీకరించినట్లు పలు జాతీయ మీడియా సంస్థలు సైతం కథనాలు ప్రచురించాయి. వయాకామ్ 18 నుంచి మాత్రం ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాలేదు.

**12 భాషల్లో..**

ఇప్పటి వరకు ఐపీఎల్ మ్యాచ్‌లను చూడడం కోసం అభిమానులు డిస్నీ+ హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉండేది. కానీ, ఈసారి డిజిటల్ ప్రసార హక్కులను వయాకామ్ 18 మీడియా 2.7 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకుంది. జియో సినిమా యాప్ ద్వారా మ్యాచ్‌లను ఉచితంగా ప్రసారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ముగిసిన ఫిఫా ఫుట్‌బాల్ వరల్డ్ కప్ తరహాలోనే అభిమానులు ఐపీఎల్ మ్యాచ్‌లను సైతం వీక్షించొచ్చు. పైగా తెలుగు, హిందీ, ఇంగ్లిష్,



మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, భోజ్‌పురీ సహా మొత్తం 12 భారతీయ భాషల్లో కామెంటరీ ఉండనున్నట్లు తెలుస్తోంది. మ్యాచ్, ఆటగాళ్ల గణాంకాలతో పాటు హీట్ మ్యాప్, పిచ్‌పై విశ్లేషణ వంటి వివరాలను సైతం మ్యాచ్ మధ్యలో తెరపై మనం ఎంచుకున్న భాషలో కనిపిస్తాయని సమాచారం.

**4కే రెజల్యూషన్‌తో..**

ఫిఫా వరల్డ్ కప్ సమయంలో అభిమానులు జియో సినిమా స్ట్రీమింగ్ క్వాలిటీపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈసారి ఆ సమస్యను అధిగమించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. మ్యాచ్‌లన్నింటినీ 4కే రెజల్యూషన్ (అల్ట్రా హెచ్‌డీ)లో ప్రసారం చేయనున్నట్లు తెలుస్తోంది. పైగా ఫిఫా మ్యాచ్‌ల తరహాలోనే మల్టీక్యామ్ టెక్నాలజీతో వివిధ కోణాల్లో మ్యాచ్‌లను వీక్షించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు సమాచారం.

**అందుకే ఉచితం!**

వాణిజ్య ప్రకటనల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా వయాకామ్ మ్యాచ్‌లను ఉచితంగా ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. భారత్‌లో గూగుల్, ఫేస్‌బుక్ వంటి వేదికలు ఉచితంగానే సేవలందిస్తూ ప్రకటనల ద్వారా భారీ ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి. సబ్‌స్క్రిప్షన్ ద్వారా సేవలను ఆఫర్ చేస్తున్న ఓటీటీ వేదికలతో పోలిస్తే అవి మంచి సక్సెస్‌ను సాధించాయి. ఈ నేపథ్యంలోనే వయాకామ్ సైతం ఆ మార్గాన్ని అనుసరించే యోచనలో ఉన్నట్లు కనిపిస్తోంది. పైగా అత్యధిక మందిని ఇంటర్నెట్ సేవల వినియోగ పరిధిలోకి తీసుకురావాలనే జియో లక్ష్యం సైతం నెరవేరే అవకాశం ఉంది. దాదాపు 50 కోట్ల మంది ఐపీఎల్‌ను వీక్షించే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. మరోవైపు 5జీ సేవల్ని ఇటీవలే ప్రారంభించిన జియో.. కస్టమర్లను వేగంగా దాని పరిధిలోకి తీసుకురావాలన్న లక్ష్యానికి కూడా ఇది దోహదం చేయనుంది. ఐపీఎల్ 2023 సీజన్ మార్చి 31 నుంచి ప్రారంభం కానుంది. దాదాపు ఎనిమిది వారాల పాటు ఈ టోర్నీ కొనసాగ నుంది. మొత్తం 74 మ్యాచ్‌లు జరగనున్నాయి.

---

## అన్నా.. మరీ నువ్వలా భయపెట్టకే..

### 'నేను' సినిమా గుర్తొస్తుంది



అల్లరి నరేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. విలన్ అవ్వాలని ఇండస్ట్రీలో అడుగుపెట్టి కామెడీ హీరోగా మారాడు. ఇక మధ్య మధ్యలో ఆయన తనలోని విలనిజాన్ని కూడా చూపించాడు. అల్లరి నరేష్.. హీరోగా, విలన్ గా నటించిన చిత్రం నేను. అందులో నరేష్ పాత్రను చూస్తే భయపడకుండా ఉండలేం. ఒక సైకో లవర్‌గా అల్లరి నరేష్ పాత్ర ఆ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఇక అదే సినిమాను గుర్తుచేస్తోంది ప్రస్తుతం అల్లరోడు నటిస్తున్న ఉగ్రం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ ఈరోజు రిలీజ్ చేశారు. టీజర్‌లో నరేష్ పోలీసాఫీసర్‌గా కనిపించాడు. నిజాయితీగా డ్యూటీ చేయడం వలన కుటుంబాన్ని పోగొట్టుకున్న ఒక పోలీసాఫీసర్.. విలన్స్ పై రివెంజ్ ఎలా తీర్చుకున్నాడు అనేది కథగా తెలుస్తోంది.ఇక ఇక్కడవరకు బాగానే ఉన్నా.. సినిమాలో నరేష్ రెండు విభిన్నమైన లుక్స్ తో కనిపించాడు. పోలీసాఫీసర్ లుక్‌లో మీసకట్టు, హెయిర్‌తో కనిపించిన నరేష్.. పగ తీర్చుకున్నప్పుడు మాత్రం ఫుల్ హెయిర్ కట్ తో కనిపించాడు. టీజర్ ఈవెంట్ లో కూడా నరేష్ ఆ లుక్ తోనే కనిపించాడు. అదే లుక్ నేను సినిమాలో కనిపిస్తుంది. దీంతో నేను లో లానే నరేష్ భయపెడతాడా..? అని అభిమానులు చర్చించుకుంటున్నారు. అప్పటి ఫోటోలను ఇప్పటి ఫోటోలను పక్క పక్కన పెట్టి అన్నా.. మరీ నువ్వలా భయపెట్టకే.. 'నేను' సినిమా గుర్తొస్తుంది అంటూ కామెంట్స్ పెడుతున్నారు. నాంది సినిమాతో మంచి హిట్ ను అందుకున్న నరేష్.. ఈ సినిమాతో ఎలాంటి హిట్ ను అందుకుంటాడో చూడాలి.

## బుట్టబొమ్మ 'మహానటి' అయ్యుంటే..



ఇవాళ నెటిజన్లు చాలా షార్ప్‌గా ఉన్నారు. వాళ్ళ ఐక్యూ అంతా సోషల్ మీడియాలో ప్రదర్శించేస్తున్నారు. ఒక హీరో ఓ సినిమా చేసి సూపర్ హిట్ కొట్టిన తర్వాత, ఆ క్యారెక్టర్ మా హీరోకి పడి ఉంటేనా అంటూ గొప్పలు చెప్పుకునే ఫ్యాన్స్ మనకు చాలా మందే సోషల్ మీడియాలో కనిపిస్తుంటారు.అలానే 'ఫలానా సినిమాలో ఫలానా క్యారెక్టర్ ఫలానా నటి చేసింది కానీ ఆమె బదులు ఈమె చేసి ఉంటే ఎక్కడికో వెళ్ళిపోయి ఉండేద'ని గప్పాలు కొట్టే వారికీ కొదవలేదు. 'మహానటి' మూవీ విడుదలైన తర్వాత అందులో కీర్తి సురేశ్ నటనను మెచ్చుకోని వారు లేరంటే అతిశయోక్తి కాదు. సావిత్రి అంత లావుగా కీర్తీ లేకపోయినా తన హావభావాలతో ప్రేక్షకులను కట్టిపడేసిందనే ప్రతి ఒక్కరూ అన్నారు. అంతేకాదు 'మహానటి'లో సావిత్రి పాత్రకు జీవం పోసి ఏకంగా జాతీయ అవార్డునే కైవసం చేసుకుంది కీర్తి సురేశ్. అయితే ఆమె తోటి హీరోయిన్ల అభిమానులు మాత్రం కీర్తికి అంత పేరు రావడాన్ని సహించలేకపోయారు. ఇప్పటికీ ఏదో రూపంలో తమ మనసులోని అక్కసును బయట పెట్టేస్తున్నారు. ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లో పూజా హెగ్డే హవా బాగానే సాగింది. ఆమె ఖాతాలో వరుస చిత్రాలు పడటమే కాదు అందులో కొన్ని మంచి విజయాన్ని కూడా సాధించాయి. ముఖ్యంగా 'అల వైకుంఠపురములో' సినిమా తర్వాత పూజను బుట్టబొమ్మ అని ముద్దుగా పిలుచుకోవడం కూడా మొదలైంది. ఇదిలా ఉంటే తాజాగా ఓ నెటిజన్ 'మహానటి' మా పూజకు పడుంటే!?' అంటూ ఓ ప్రశ్నను సోషల్ మీడియాలో సంధించాడు. అంతే వేల సంఖ్యలో దానికి కామెంట్స్ వచ్చేశాయి. చిత్రం ఏమంటే ఒక్కటంటే ఒక్కటి కూడా పాజిటివ్ కామెంట్ అందులో లేదు. 'కీర్తి సురేశ్ కూడా ఏమంత గొప్పగా ఆ పాత్ర చేయలేదు' అంటూ ఒకరో ఇద్దరూ వ్యాఖ్యానించారు అంతే!! మిగిలిన వాళ్ళ కామెంట్స్ చదివితే పాపం పూజా హెగ్డే 'నేను మరీ ఇంత బ్యాడ్ యాక్ట్రస్ నా!?' అని సందేహపడాల్సి వచ్చేది. కొందరైతే రకరకాల ఎమోజీస్ పెట్టి యాక్ అనేశారు. మరికొందరు బ్రహ్మానందం ఫేషియల్ ఎక్స్ ప్రెషన్స్ ను ఉపయోగిస్తూ తమ ఫీలింగ్స్ తెలిపారు. 'చూడలేక చచ్చుండేవాళ్ళమ'ని కొందరు, 'ఆ సినిమా పూజకు పనికి రాని పువ్వు అయ్యుండేద'ని మరి కొందరు, 'జెమినీ గణేశన్ క్యారెక్టర్ గురూజీ చేసేవారేమో' అని ఇంకొకరు వ్యాఖ్యానించారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి, 'ఒక కంటి నుండి నీరు రావాలి అంటే నవరంధ్రాల నుండి తెప్పించేది' అని తేల్చేశారు. అంతేకాదు 'ప్రాజెక్ట్ కె' ఉండేది కాద'ని కూడా ఇంకొందరు కామెంట్ చేయడం విశేషం. ఏదేమైనా ఒకే ఒక్క ప్రశ్న వేలాది మందిలోని క్రియేటివిటీని భలే బయటపెట్టింది.


మనం సినిమా

## పెళ్ళిపై క్లారిటీ ఇచ్చిన హీరోయిన్



హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ నిర్మాత జాకీ భగ్నానీతో పీకల్లోతు ప్రేమలో మునిగి తేలుతున్న సంగతి తెలిసిందే! ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతూ అప్పుడప్పుడూ మీడియాకు సైతం చిక్కుతుంటారు. అయితే రకుల్ ప్రియుడితో పెళ్లికి రెడీ అయిందంటూ తరచూ ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్గా మారడం సర్వసాధారణమైపోయింది. రకుల్ సోదరుడు అమన్ సైతం వారి పెళ్లి వార్తలను ధృవీకరించాడని లేటెస్టా ఓ రూమర్ మొదలైంది. తాజాగా దీనిపై స్పందించింది బ్యూటీ. 'నా పెళ్లి గురించి ప్రతివారం ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. దాని ప్రకారం నేను గతేడాది నవంబర్‌లోనే పెళ్లి చేసుకున్నాను. ఇంతకీ మా పెళ్లి ఎలా జరిగిందో చెప్పనేలేదు? ప్రస్తుతానికి మా బిజీలో మేమున్నాం. పని గురించి తప్ప మాకు వేరే ధ్యాస లేదు' అని క్లారిటీ ఇచ్చింది. ఇంకా మాట్లాడుతూ.. 'సాధారణంగా నేను గూగుల్‌లో ఫుడ్ గురించి సెర్చ్ చేస్తుంటా.. దేంట్లో ఎంత క్యాలరీస్ ఉంటాయనేది తెలుసుకుంటా. కేవలం ఫుడ్, క్యాలరీస్, ఆరోగ్యం గురించే శోధిస్తుంటాను.నాకు వంటమాత్రం రాదు. పరమ దరిద్రంగా ఎలా వండాలో మీక్కావాలంటే నేను నేర్పిస్తాను. అది అందరికీ రాదు' అని పేర్కొంది రకుల్.

## ప్రముఖ యాంకర్, నటి మృతి



చిత్ర పరిశ్రమలో వరుస విషాదాలు ప్రేక్షకులను బెంబేలెత్తిస్తున్నాయి గత నాలుగు నెలలుగా వరుసగా సినీ ప్రముఖులు మరణ వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ నెలలోనే నలుగురు ప్రముఖులు మృతి చెందారు. ఇక తాజాగా ప్రముఖ మలయాళ నటి సుభి సురేష్ కన్నుమూసింది. మలయాళంలో యాంకర్ కమ్ నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న సుభి గత కొంత కాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. ఇక ఈ వ్యాధి ఎక్కువ అవ్వడంతో ఇటీవలే కేరళలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చేరింది. అయితే ఆమె శరీరం.. చికిత్సకు స్పందించకపోవడంతో వ్యాధి ఎక్కువ అయ్యి బుధవారం హాస్పిటల్ లోనే మృతి చెందింది. సుభి సురేష్ వయస్సు 34. అతి చిన్న వయస్సులోనే ఆమె మృతి చెందడంతో మలయాళ ఇండస్ట్రీ మొత్తం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తుంది. ఇక సుభి సురేష్ మలయాళంలో మంచి యాంకర్.. అంటే కాకుండా మంచి సీరియల్ నటి. గృహనాథన్, తస్కర లహల సీరియల్స్‌తో మంచి పేరు తెచ్చుకుంది. పలు సినిమాల్లో కూడా ఆమె నటించింది. ఇక సుభి మరణవార్త విన్న పలువురు సినీ ప్రముఖులు ట్విట్టర్ ద్వారా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే ఈ మధ్యకాలంలో హీరోయిన్లు అరుదైన వ్యాధుల బారిన పడుతున్నారు. ఆ వ్యాధుల వలన ఇలా మరణిస్తున్నారు. ఆహార అలవాట్లు, వర్క్ అవుట్స్, అందం కోసం సర్జరీల వలన ఇలాంటి వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారని నెటిజన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చరణ్, నేను మా పిల్లలను అలానే పెంచుతాం..



'నేను డైమాండ్ స్పూన్‌తో పుట్టడానికి నా పేరెంట్స్ చాలా కష్టపడ్డారు. ఆ కష్టం విలువ నాకు తెలుసు. చరణ్, నేను కలిసి మా పిల్లలను కష్టం విలువ తెలిసేలా పెంచుతాం' అని మెగా కోడలు, రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల అన్నారు. తనపై వస్తున్న నెగెటివ్ వార్తలపై సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఆమె ఓ వీడియోని విడుదల చేశారు.ప్రతి ఒక్కరూ నన్ను చూసి డైమండ్ సిల్వర్ స్పూన్‌లో పుట్టానని అనుకుంటారు. అయితే అవన్నీ కావాలని నేను కోరుకోలేదు. నిజానికి నేను ఇంటి దగ్గరే రిలాక్స్‌గా కూర్చోవచ్చు. కానీ నాకంటూ ఏదో ఒక వైవిధ్యం పొందాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే నా పుట్టుకకు ఓ కారణముందని నమ్ముతాను. గొప్ప ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ కలిగి ఉండి కూడా చుట్టూ ఉన్న ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఏం చేయకపోతే నా జీవితానికి అర్థం లేదు. దయచేసి నా గురించి నెగెటివ్ గా రాసి నెగెటివిటీని స్ప్రెడ్ చెయ్యొద్దు' అని ఉపాసన కోరారు. రామ్ చరణ్ భార్యగా, బిజినెస్ ఉమన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు ఉపాసన. ప్రస్తుతం తాను గర్భవతి. త్వరలోనే ఆమె ఓ బిడ్డకు జన్మనివ్వబోతున్నారు.

## నా సినిమా లక్షమంది చూస్తే..

### రామ్ చరణ్ సినిమా కోటి మంది చూశారు: నాని



నెపోటిజం అనేది సినీ పరిశ్రమలో ఎప్పుడూ చర్చనీయాంశమే. పలువురు హీరోలు దీనిపై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. తాజాగా ఈ అంశంపై టాలీవుడ్ యంగ్ హీరోలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రముఖ గాయని స్మిత వ్యాఖ్యాతగా అలరిస్తోన్న సెలబ్రెటీ టాక్ షో 'నిజం'. తాజాగా ఈ షోకు నాని, రానా దగ్గుబాటి గెస్టులుగా వెళ్లారు. వారికి నెపోటిజంపై ప్రశ్న ఎదురైంది.దీనిపై నాని మాట్లాడుతూ.. ''నా మొదటి సినిమాను లక్షమంది చూశారు. రామ్ చరణ్ మొదటి సినిమా కోటి మంది చూశారు. అలా చూసిన వాళ్లు కదా నెపోటిజాన్ని ప్రోత్సహిస్తోంది..!'' అని అన్నారు. ఇక దీనిపై రానా ''తల్లిదండ్రుల వారసత్వాన్ని నిలబెట్టే బాధ్యత పిల్లలపై ఉంటుంది. వారిని మరో గొప్ప స్థాయికి తీసుకెళ్లాలి. అప్పుడే పిల్లలు విజయం సాధించినట్లు. అలా చేయకపోతే వాళ్లు అన్ని వైపుల నుంచి రకరకాల మాటలు పడాల్సి ఉంటుంది'' అని తన అభిప్రాయాన్ని తెలిపాడు. దీనిపై వాళ్లిద్దరూ ఏం మాట్లాడారో పూర్తిగా తెలియాలంటే ఎపిసోడ్ వచ్చే వరకు వేచిచూడాల్సిందే.ఇక ప్రస్తుతం నాని 'దసరా' సినిమా పనుల్లో మునిగిపోయారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా తెరకెక్కుతోంది. నాని సరసన కీర్తి సురేష్ నటిస్తోన్న ఈ సినిమా పాటలు, పోస్టర్లు ఇప్పటికే అభిమానుల్లో అంచనాలు పెంచేశాయి. ఈ చిత్రం మార్చి 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'దసరా'లో నాని పూర్తి మాస్ అవతారంతో అలరించనున్నాడు.

## మొదలైన మెగా మల్టీస్టారర్..

### అభిమానులకు పండగే



మెగా హీరోల్లో పవన్‌క ల్యాణ్‌కు, సాయి ధరమ్ తేజ్‌కు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఈ విషయాన్ని పలు సందర్భాల్లో వాళ్లిద్దరూ తెలిపారు. ఇక వీళ్లిద్దరి కాంబినేషన్‌లో ఓ రీమేక్ సినిమా సిద్ధమవుతోన్న విషయం తెలి సిందే. ఈ రీమేక్ ప్రకటించిన దగ్గరి నుంచి అభిమానులు అప్డేట్స్ కోసం ఎదురుచూ స్తున్నారు. ఎదురుచూపులకు బ్రేక్ వేస్తూ ఈ సినిమా షూ టింగ్ స్టార్ట్ చేస్తున్నామని ప్రకటించింది చిత్రబృం దం.తమిళంలో సూపర్ హిట్ అయిన 'వినోదాయ సిద్ధం' సినిమాను తెలుగులో రీమేక్ చేస్తున్నారు. నాకు కల నిజమైంది. ఆయనతో కలిసి పనిచేస్తూ ఎన్నో విషయాలు నేర్చుకుంటాను. ఆ జ్ఞాపకా లను ఎప్పటికీ గుర్తుంచుకు ంటాను'' అని ట్వీట్ చేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోన్న ఈ రీమేక్‌లో పవన్ కల్యాణ్ మోడ్రన్ దేవుడిగా కనిపించనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఇక వీటితో పాటు పవన్ మరో మూడు సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఓవైపు 'హరి హర వీర మల్లు'ను పూర్తి చేస్తూనే.. మరోవైపు దర్శకులు హరీష్ శంకర్, సుజీత్‌లతో చేయనున్న చిత్రాలపైనా దృష్టి సారించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.